# క్రొత్త నిబంధన ఆరాధన

## NEW TESTAMENT WORSHIP

(Telugu)

**J.C. CHOATE**

**SATYA VANI - CHURCH OF CHRIST**

P.O. Box. 80

KAKINADA, A.P. - 533 001.

# INTRODUCTION

The Christian is to worship God. Surely all would agree with this. The big question at this point. however, would be : How should one worship? To answer that question obviously it would be necessary for us to go to the New Testament. That is what we attempt to do in the following lessons. If you will come along and study with us, surely we will be able to determine the kind of worship God requires of each of us.

God has given us His word and in that word He has revealed His will. This is true whether he is talking to us about the plan of salvation, the church, the Christian life or worship. Since he has given the same word to all and that word reveals the same will to one and all and since the Lord is dealing with the same disease (the disease of sin). with only one remedy for that disease (the gospel of Christ) and since he saves all through obedience to that gospel, adding the obedient to His church and since all Christians in turn are asked to worship Him. It would seem logical that he would ask all to worship in the same way and indeed he does.

There should be but one worship in the world today and that should be the kind the Lord has revealed in His word. There might be many places to worship but all who worship regardless of where they might meet should be worshipping in the same way. In other words, if one went to one place of worship then he would find them worshipping

a certain way at that place. On going to another place of worship, he would find them worshipping the same way and so on with all the other places of worship around the world. But that is not true in our day. One group worships one way and another group worships yet another way and so on. Who is right in this case and who is wrong? Once more this is where the scripture comes in. We may know exactly the type of worship that God wants by going to his word. Once we know what he requires of us then we must abide by it. Furthermore, whether we find one or many who are worshipping the Lord contrary to his will then we must label them as false worshippers. For instance, we read in Acts 17 where the people of Athens were worshipping but they were doing so in ignorance. Again, the Lord said it was possible to worship in vain as a result of following the doctrines and commandments of men. This being true, we state again that there is a right way and a wrong way of worship. Our purpose in these lessons is to learn the right way, the one true way of worship and then to pattern our worship after that. Only then can we have confidence that we are worshipping God in spirit and in truth.

**J.C. CHOATE**
Church of Christ
Winona, Mississippi

January 23, 1982.

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | ఆరాధన యొక్క అర్థము | 1 |
| 2. | ఆరాధించువాడు | 7 |
| 3. | ఆరాధనా మూర్తి | 13 |
| 4. | ఆరాధన విధములు | 19 |
| 5. | ఆదిమ క్రైస్తవుల ఆరాధన | 26 |
| 6. | ఆరాధన దినము | 33 |
| 7. | ఆరాధన క్రమము | 39 |
| 8. | బైబిలు అధ్యయనం | 46 |
| 9. | ప్రార్థన | 53 |
| 10. | కీర్తనలు పాడుట | 60 |
| 11. | ప్రభురాత్రి భోజనం | 68 |
| 12. | కానుకలు ఇచ్చుట | 75 |
| 13. | సమాజముగా కూడుకొనుట | 81 |

# 1. ఆరాధన యొక్క అర్థము

## (The Meaning of Worship)

బైబిలులో వాడబడిన ఆరాధనయను పదమునకు పరిచర్య చేయుట, స్తుతించుట, ఘనపరచుట పరిశుద్ధతను ఆపాదించుటయని అర్థము, అది అర్ధసహితముగా యుండాలంటే ఆరాధనామూర్తి ఆదేశించిన విధముగా జ్ఞానము గలవాడు ఆయా క్రియలను చేయాలి.

**పరిచర్య ద్వారా మనము ఆరాధింతుము :** పరిచర్య అను మాటకు సేవ చేయుట, విధేయత కలిగి యుండుట, పనిచేయుట, కొని యాడుట, అను భావములున్నవి. దేవుని బిడ్డయైన వాడు సేవకుడని బైబిలు చిత్రీకరించు చున్నది. ప్రభువు అతని యజమాని. పౌలు తానొక దాసుడనని పదేపదే చెప్పుకొన్నాడు. "యేసుక్రీస్తు దాసుడను, అపొస్తలుడు గానుండుటకు పిలువబడిన వాడునైన పౌలు" అని రోమా 1:1లో తన్ను గూర్చి పరిచయం చేసికొన్నాడు. పేతురు, యాకోబులు కూడా తమ్మును గూర్చి అట్లే చెప్పుకొన్నారు (2 పేతురు 1:1; యాకోబు 1:1). అట్లనుటలో వారియొక్క ఉద్దేశ్యం యేమిటి? ఇప్పుడు వారు ప్రభువును సేవించుచున్నామని వారి భావన; తమ సమస్తాన్ని ఆయనకు సమర్పించారు. మనం కూడా అట్లే చేయాలి. పౌలు ఇట్లు హెచ్చరించాడు:

"ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులై నందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము" (రోమా 6:22).

దేవుడు కోరు సేవ ఎట్టిదో ఎరుగు నిమిత్తము ఇప్పుడు కొన్ని లేఖన భాగములను గమనించుదము: “యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున ప్రభువును సేవించుచుంటినో మీకే తెలియును” (అపొ.కా. 20:19). “మీకున్న మేలైనవి దూషణ పాలు కానియ్యకుడి. దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని నీతియు సమాధానమును, పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది. ఈ విషయము నందు క్రీస్తుదాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడై యున్నాడు. కాబట్టి సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధియు కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము” (రోమా 14:16-19). “ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి” (రోమా 12:11).

మన పరిచర్యను గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు : “కాబట్టి సహోదరులారా పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది” (రోమా 12:1). “మనుష్యులకు చేసినట్టుగాక ప్రభువుకు చేసినట్లే యిష్టపూర్వకముగా చేయుడి” (ఎఫెసీ 6:7).

తుయతైరలోని సంఘముతో ప్రభువు ఇట్లు చెప్పారు: “నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను నీ సహనమును

నేనెరుగుదును. నీ మొదటి క్రియలకన్నా నీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని నేనెరుగుదును" (ప్రకటన 2:19).

ఆరాధన పరిచర్యను గూర్చి తరుచు మనం చెప్పుకొంటాము. యిది కరక్టే, ఏలయనగా మనం దేవుని సేవ చేయుచున్నాము. ఇంకొకమాటలో మన జీవితాలు దేవుని సేవలో వాడబడుచున్నవి. ఈ రీతిగా మనం ఆయనను ఆరాధించుచున్నాము. మనం ఆయనను సేవించకుండా, ఆదివారముననే గాని, మరి ఎప్పుడైన గాని ఎట్లు ఆరాధించగలము?

**2. మనము ప్రభువును స్తుతించుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** పౌలు సీలాలు చెరసాలలో వేయబడినప్పుడు "మధ్య రాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపో.కా. 16:25). మనము ఆయన మహిమకు కీర్తి కలుగజేయవలెనని, దేవుడు క్రీస్తునందు మనలను తన స్వాస్థ్యముగా ఏర్పరచెనని పౌలు ఎఫెసీ 1:12లో చెప్పి యున్నాడు. "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15), "నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్ష వలన శుద్ధపరచబడు చున్నదిగదా? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలతో పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమై నప్పుడు మీకు మెప్పును ఘనతయు కలుగుటకు కారణమగును" అని పేతురు చెప్పుచున్నాడు (1 పేతురు 1:7). "ఒకడు బోధించిన యెడల

దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెను, ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యమును పొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక, ఆమేన్" (1 పేతురు 4:11).

మనం అన్ని విషయములలో క్రియలలోగాని, మాటలలో గాని దేవుని మహిమ పరచవలెను. మరీ ముఖ్యముగా ప్రభువు దినమున ఆయనను ఆరాధించుటకు కూడినప్పుడు, ప్రభువును స్తుతించుటకు కూడుకొందుము. వాక్య పఠనము, ప్రార్థన, పాటలు, కానుకలు ద్వారా మనం ఆయనను కొనియాడుదుము.

**3. మనం ఆయనను ఘన పరచుట ద్వారా ఆయనను ఆరాధింతుము:** యేసు ఇట్లు చెప్పారు "తండ్రిని ఘనపరచునట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు. కుమారుని ఘనపరచని వాడు తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:23). "సకల యుగములలోను రాజైయుండి, అక్షయుడును, అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు, మహిమయు యుగ యుగములు కలుగును గాక, ఆమెన్" (1 తిమో 1:17). మనలను రక్షించినవాడు ప్రభువే, దీవించువాడును ఆయనే. శ్రేష్టమైన జీవితమును గూర్చి ఆయన మనకు నిరీక్షణ యిచ్చును. గనుక ప్రభువుకే మనము ఘనత నీయాలి.

**4. మనం ఆయనను మహిమ పరచుట ద్వారా ప్రభువును ఆరాధింతుము :** మహిమ పరుచుట అంటే ఘన పరుచుట, కీర్తించుట, కొనియాడుట, ఆరాధన యొక్క అర్థమే యిది. ఇందు విషయమై కొన్ని లేఖనములను గమనించుదము : మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిగినవారై యుండు నిమిత్తము ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించును గాక!" (రోమా 15:6). "మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1 కొరింధీ 6:20). "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమ పరచవలెను" (1 పేతురు 4:16). దేవుని వైపే మన జీవితం సూచిస్తుయుండాలి. ఆయనను హెచ్చించాలి, ఘనపరచాలి. ఆయన నామమును హెచ్చిస్తూ మహిమ పరచాలి. ఆయనతో పోలిస్తే మనం ఎందుకు పనికిరాము. ప్రతి ఆదివారము సంఘముగా కూడు కొనునప్పుడు మన దృష్టి, మనస్సు అంతా ఆయన వైపే కేంద్రీకృతమై యుండాలి. ఆరాధన అంతటిలోను ఆయనను మహిమ పరచాలి.

**5. భయభక్తులు ప్రదర్శించుట ద్వారా మనం ప్రభువును ఆరాధింతుము :** దేవుడు మన సృష్టి కర్త, క్రీస్తు మన రక్షకుడు. మనం ఆయనను గౌరవించాలి. ఆయన మాటలకు లోబడాలి. ఆయన యెదుట మనం తగ్గించుకోవాలి. ఆయన యెదుట భయముతో కూడిన భక్తి

కలిగి యుండాలి. "ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింప తగినది" యని కీర్తనకారుడు ఎప్పుడో చెప్పి యున్నాడు (కీర్తన 111:9). అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియై యున్నాడు" (హెబ్రీ 12:28).

మనం దేవుని ప్రేమించి, తగ్గించుకొని, కృతజ్ఞతతో ఆయనకు లోబడినప్పుడే మన హృదయమును ఆయన ఎదుట కుమ్మరించగలము. ఆయనను ఆరాధించి కీర్తించగలము మరియు మాట చేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరిట చేయుడి" (కొలస్స 3:17).

కొందరు అలవాటును బట్టియే ఆరాధనకు వెళ్లుదురు. అలవాటు ప్రకారము ఆరాధన క్రియలు చేయుదురు గాని నిజానికి ఆరాధించరు. అట్లుగాక మనం ఆరాధన చేయునప్పుడెల్లా నిష్కపటముగా, మనస్ఫూర్తిగా, శుద్ధహృదయముతో ఆరాధింతము. గ్రహించుకొని ఆరాధింతము. తద్వారా ఆశీర్వదించబడుదుము గాక!

# 2. ఆరాధించువాడు

**(The Worshipper)**

దేవుని సృష్టి అంతటిలో ఆయనను ఆరాధించగలిగేది ఒక్కరే ఉన్నారు. అది మనుష్యుడైయున్నాడు. దేవుడు మానవుని భౌతికమైన శరీరంతోనే కాకుండా ఆత్మతో, బుద్ధితో సృజించారు. ఆ తెలివితేటలతో మనుష్యుడు నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాడు. అందువలన అతడు తన సృష్టికర్తను ఆరాధించాలని నిర్ణయించుకొనవచ్చు లేదా చేయకూడదని నిర్ణయించుకొనవచ్చును. మానవుడు దేవుని ఆరాధించాలని ఎంచుకొన్నప్పుడే ఆయన నిజముగా స్తుతింపబడి ఘనపరచబడతారు.

మానవుడు ప్రధానంగా ఆరాధించే జీవి. అతడు ఎవరినో ఒకరిని ఆరాధిస్తాడు. అతడు ఎల్లప్పుడు దీనిని చేస్తాడు మరియు కాలము ఉన్నంత వరకు ఎల్లప్పుడూ చేస్తాడు. గతం మరియు వర్తమాన కాలంలోను మనిషి ప్రతి ఊహాత్మకమైన విషయానికి తలవంచినట్లు తెలిసికొనగలము. ఇందులో చంద్రుడు, నక్షత్రములు, రాళ్ళు, నదులు మరియు ప్రకృతి యొక్క ప్రతిరూపములు కలవు. అతడు రాతి, చెక్క మరియు లోహముతో చేసిన ప్రతి విధమైన మానవ నిర్మిత విగ్రహాలకు కూడా నమస్కరించాడు. కాని మనిషి ఆరాధించాలంటే అతనిని సృజించిన మరియు అతనిని ఆరాధించమని ప్రోత్సాహించిన దేవునినే ఆరాధించాలి. వాస్తవానికి దేవుడు అట్టి ఆరాధనను కోరుకొంటున్నాడు.

యేసు ఇట్లు బోధించారు : "అయితే యథార్థముగా ఆరాధించు వారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. దేవుడు ఆత్మగనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను" (యోహాను 4:23,24). ఒక మనుష్యుడు ఆరాధిస్తే సరిపోదు, నిజమైన దేవునిని ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలి. ఇది ఏమి సూచిస్తుందో మనము ఆలోచన చేద్దాము.

**1. అందరు నిజమైన సజీవమైన దేవుని గురించి ఎరుగుదురు:** సృష్టి అంతా సృష్టికర్తను సూచిస్తుంది. ఇది తప్పించుకోడానికి వీలులేనిది మరియు ఈ విషయంలోని వాస్తవాలు అంగీకరించేటప్పుడు తెలివిగల మనుష్యులు బలవంతముగా ఒక నిర్ణయానికి వస్తారు. అయితే నిజమైన మరియు సజీవమైన దేవుడు ఈ సృష్టికర్త అని మనకు తెలుసు (ఆదికాండం 1:1).

దేవుడు సమస్తమైన వాటిని సృజించిన సృష్టికర్తయై ఉండి ఆయనకు విధేయత చూపించడానికి మనుష్యుని కలిగి ఉంటే ఆయన తప్పక ఆయన చిత్తము మనుష్యునికి బయలుపరచెను. మరియు ఆయన అట్లు చేసెను. బైబిలు ద్వారా దీనిని చేసెను. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లు ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30,31). ఇంకా ప్రతి లేఖనము దైవావేశము వలన కలిగెను (I తిమోతి 3:16,17).

3. దేవుడు మాట్లాడినందున మరియు దానిని బైబిలులోని పేజీలలో భద్రపరచబడి మనకి అందుబాటులో ఉంచబడినందున, ఇప్పుడు దానిని చదివి నేర్చుకొనుటకు మరియు విధేయత కలిగి యుండుటకు అవకాశమున్నది. క్రీస్తు అపోస్తలులను ఆజ్ఞాపించారు. “మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి” (మార్కు 16:15,16). అంతేకాదు “నీతికొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు, వారు తృప్తిపరచబడుదురు” (మత్తయి 5:6). తన్ను ఎందరంగీకరించిరో వారి కందరికీ, అనగా తన నామమందు విశ్వాసముంచిన వారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను” (యోహాను 1:12).

**4. “వినుట వలన విశ్వాసము కలుగును” (రోమా 10:17).**

జ్ఞానము వలన విశ్వాసము, ఆయన ఆజ్ఞలకు లోబడుట ద్వారా నిత్యజీవము కలుగుతుంది. (అపోస్తలు 2:38,అపో 17:30, హెబ్రీ 11:6).

5. విధేయత ద్వారా రక్షింపబడి క్రీస్తు సంఘములో చేర్చబడతారు (అపోస్తలు 2:47; అపోస్తలు 11:26) వారు క్రైస్తవులు అనబడతారు.

6. క్రైస్తవునిగా అలాగే సంఘ సభ్యునిగా ఒకడు దేవుడు సూచించిన విధముగా ఆరాధించుటకు సిద్ధపడి ఉంటాడు. దీని ముందు ఎవరూ లేఖనానుసారమైన ఆరాధన జరిగింపలేదు. మనము చదువగలము: “దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదము;

“ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి నాలకించును” (యోహాను 9:31). దేవుడు ఒకరి మనవి ఆలకించాలంటే రెండు షరతులు మనము గమనించగలము.

మొదటిగా, అతడు దేవుని ఆరాధించువాడైయుండాలి, రెండవది, దేవుని చిత్తము జరిగించువాడై యుండాలి. ఇది దేవునితో, కుమారునితో, లేదా సంఘ సభ్యునిగా మంచి సంబంధం కలిగిన క్రైస్తవునిగా ఉండుట ద్వారా సాధ్యపడుతుంది.

7. క్రైస్తవునిగా మరియు ప్రభువు సంఘ సభ్యునిగా ఆరాధన అంగీకరించబడాలంటే దేవుని ఆత్మతోను సత్యముతోను ఆరాధించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అంటే ఆరాధనలో సరైన మనస్సుతో నిమగ్నమైయుండాలి. అంటే ఇది హృదయపూర్వకముగా పూర్తి వినయముతో, చిత్తశుద్ధితో గౌరవంతో చేయాలి. అలాంటి వారికి హృదయ స్వచ్ఛత మరియు అతను చేయుచున్న దానిపై ఏకాగ్రత కలిగియుండడం అవసరము. ఆరాధికుడు తాను ఏమి చేస్తున్నాడో తెలియకుండా అజ్ఞానముతో చేయకూడదు.

ఇది అపహాస్యం అవుతుంది. చివరకు ఆరాధన సత్యవంతముగా జరగాలి అంటే దీని అర్థం ఆరాధన లేఖనానుసారముగా ఉండాలి.

ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే దేవుడు ఏమి బోధించారు? మనము ఈ అధ్యయనంలో ముందుకు సాగినప్పుడు బైబిలు పఠనము, ప్రార్థన,

కీర్తనలు పాడుట, ప్రభువు రాత్రి భోజనం కలిగి ఉంటాయని కనుగొనగలము. ఇంకా అది ప్రభువు నిర్దేశించిన రోజున జరగవలసినదైయున్నది. ఒక వ్యక్తి ఎంత నిజాయితీగా ఉన్నా అతని ఆరాధన సత్యానికి అనుగుణంగా లేకపోతే అదంతా వ్యర్థమే. ఆరాధన చర్యల విషయానికి వస్తే ఎవరైనా దేవుని బోధనను అక్షరాలా అనుసరించినా అతని ఆరాధన ఆత్మతో, అర్థవంతముగా లేకపోయినా అది వ్యర్థమే. మానవుడు ఆయనను ఎలా ఆరాధించాలని కోరుకొంటున్నాడో దేవుడు పేర్కొన్నాడు మరియు దానిని స్పష్టంగా పాటించాలి.

8. ఆరాధన ఆమోద యోగ్యమైనదిగా ఉండాలంటే, ప్రభువు పేర్కొన్న ఆరాధన స్థలంలో సరియైన ఆరాధన చర్యలతో, సరైన వ్యక్తులతో ఆరాధించాలి.

ఇక్కడ సహవాసం చాలా ప్రాముఖ్యమైనది. నిజమైన క్రైస్తవుడు వివిధ మతశాఖల సంఘములలో లేదా మత సంస్థలతో ఆరాధించలేడు. ఎందుకంటే వారి ఆరాధన చాలా భిన్నంగా ఉంటుంది. నిజమైన క్రైస్తవుడు లేదా సంఘ సభ్యుడు దేవునిని శనివారం నాడు లేఖనాను సారముగా ఆరాధించలేడు.

అతడు మనుష్యులు కల్పించిన పద్ధతులతో ఆరాధన చేయలేడు, వాయిద్య సంగీతములతోపాటు పాడుట అన్ని సంఘాల గురించి ప్రార్థన చేయుట, దశమభాగాలు ఇచ్చుట దోషాన్ని ప్రోత్సహించడానికి

చేయలేదు. “నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారైయుండక వాటిని ఖండించుడి” (ఎఫెస్సీ 5:11). యోహాను అబద్ధ బోధకుల గురించి వ్రాస్తూ “శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును” అని చెప్పాడు (II యోహాను 1:11).

9. ఆరాధికుడు స్వయంగా పరిపూర్ణుడు కానప్పటికీ అతడు నచ్చినట్లు జీవించడానికి అవకాశము ఇయ్యబడలేదు. అతడు దేవునిని ఆరాధించాలంటే చెడుతనము, చెడు క్రియలను విసర్జించాలి మరియు ఆయన ముందుకు ఆరాధించుటకు స్వచ్ఛమైన హృదయము శుభ్రమైన శరీరము, వినయ మనస్సును కలిగి వెళ్లవలెను.

మీరు ఏరకమైన ఆరాధికులు? మీరు ఎప్పుడు ఆరాధిస్తారు? ఎన్నిసార్లు ఆరాధిస్తారు? ఎందుకు ఆరాధిస్తారు? ఎవరిని ఆరాధిస్తారు? చాలా ఆరాధికులు ఉన్నారు కాని కొంతమందే నిజమైన ఆరాధికులు ఉన్నారు. చాలా మంది తప్పుడు మార్గములో ఆరాధన చేస్తున్నారు. లేదా తప్పుడు వ్యక్తిని ఆరాధిస్తున్నారు. మనం ఆరాధించినప్పుడు సరియైన వ్యక్తిని ఆరాధిస్తున్నామో సరియైన మార్గములో ఆరాధిస్తున్నామో దేవుడు కోరుకునే వ్యక్తిగా ఉంటూ ఆరాధిస్తున్నామో లేదో అనేది మనము పరీక్షించుకోవాలి.

# 3. ఆరాధనా మూర్తి

## (The object of Worship)

సృష్టి ఆరంభం మొదలుకొని, మానవుడు సూర్యుని క్రింద ఉన్న ప్రతిదానిని మరియు సూర్యుని కూడా ఆరాధించాడు. ప్రపంచమంతా లక్షలాదిమంది దేవతలు ఉన్నారు. భక్తులచేత అద్భుతమైన దేవాలయాలు నిర్మింపబడినప్పటికీ, ఇంకా చాలామంది మనుష్యులు తమ మతం పట్ల అసంతృప్తి కలిగియున్నారు. ఎందుకు? తప్పు ఏమి జరిగింది?

పొరపాటు ఏమిటంటే, ఇంకా చాలామంది జనులు ఒక్కడైయున్న సజీవమైన సత్యదేవుని ఇంకా విశ్వసించలేకపోవడం. క్రీస్తు తనను సూచిస్తూ ఈ విధంగా అన్నారు : "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెననెను" (యోహాను 4:24). దేవుడే మనుష్యుల ఆరాధనకు పాత్రుడు. మనుష్యుడు దీనిని తెలిసికొని ఆయనను ఆరాధించినట్లయితే అతడు చాలాకాలంగా శోధించిన ఆత్మకు శాంతిని ఓదార్పును పొందగలడు. ఈ చిన్న పాఠంలో దేవుడు ఎవరో మరియు ఆయనను ఎందుకు ఆరాధించాలో తెలుసుకుందాము.

**1. దేవుడు సమస్తానికి సృష్టికర్త :** "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" (ఆదికాండం 1:1). బైబిలు ఇది చెబుతుంది కాని దీనికి ఏమి రుజువు ఉందని వాదించవచ్చు. ఒకసారి చుట్టూచూచి దేవుడు ఏమి సృజించాడో గమనించుడి. భూమి మరియు

దానిలోనున్న సమస్తము దేవుని ఉనికికి తగిన సాక్షాలుగా ఉన్నాయి. ఏమీ లేనిదానినుండి ఏమీ రాదు, కాబట్టి ఎవరో దానిని సృజించాలి. దావీదు ఇట్లు చెప్పెను : "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నది అంతరిక్షము ఆయన చేతి పనిని ప్రచుర పరచుచున్నది." (కీర్తన 19:1). ఎవరు దీనిని వివాదం చేయగలరు?

దేవుడు ఆయన స్వరూపమందు పురుషుని, స్త్రీని నిర్మించెను. "దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను. స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" (ఆదికాండము 1:26,27). "దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ అయెను" (ఆదికాండం 2:7).

## 2. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును మానవుని పాపముల నుండి రక్షించుటకు పంపెను.

ప్రభువు రాకడ యొక్క ఉద్దేశ్యము గురించి ఈ విధముగా చదువగలము. "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను

అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" (యోహాను 3:16,17). పౌలు ఇట్లు వ్రాసెను "అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8). మరల ఇలా చెబుతున్నాడు "ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు" (I తిమోతి 2:3,4). మన రక్షణ గురించి వ్రాస్తూ "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియవలన కలిగినది కాదు. గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (ఎఫెస్సీ 2:8,9).

## 3. దేవుడు మనకు భౌతికముగా మరియు ఆధ్యాత్మిక సంబంధమైన అన్ని ఆశీర్వాదాలు అనుగ్రహించారు.

యాకోబు ఇట్లు వ్రాస్తున్నాడు "శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును, పర సంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును; ఆయనయందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు" (యాకోబు 1:17). పౌలు ఇట్లు చెప్తున్నాడు "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక

విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను" (ఎఫెస్సీ 1:3).

**4. నిజమైన మరియు సజీవమైన దేవుడు ఒక్కడే ఉన్నారు :**

దేవుని ఏకత్వము గురించి మాట్లాడుతూ పౌలు "అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు" (ఎఫెస్సీ 4:6). దీనిని కొనసాగిస్తూ "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయనే క్రీస్తు యేసను నరుడు" (Iతిమోతి 2:5).

**5. దేవుడు ఆత్మస్వరూపి :** మనము ఇంతకు ముందు యోహాను 4:24 నందు చూచినప్పుడు దేవుడు ఆత్మ యని వెల్లడి పరచబడింది. వేరే మాటలలో దేవుడు రక్తమాంసములు గలవాడు కాదు. భౌతికమైనటువంటి వాడు కాడు. ఆయన పదార్థము కాదు. ఆయన ఆత్మ అని మనం తెలిసికొన్నప్పుడు మనము యింకను బాగా అర్థం చేసుకొనుటకు మనుష్యుల స్థాయిలో కాకుండా వేరొకరకంగా ఆలోచించగలగాలి.

**6. దేవుడు ప్రేమ స్వరూపి :** యోహాను ప్రకటించుచున్నాడు "ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు. మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. దీని వలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చిత్తమై యుండుటకు తన

కుమారుని పంపెను. ఇందులో ప్రేమ యున్నది. ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనికొకడు ప్రేమింప బద్ధులమై యున్నాము" (I యోహాను 4:8-11). కాబట్టి మనము ప్రేమ లేని వారమైతే దేవుని ఎరుగము. ఎందుకంటే ఆయన ప్రేమ ద్వారా తనను తాను బయలుపరచుకొన్నారు.

**7. దేవుడు నేడు సజీవుడైయున్నారు:** పేతురు ఇట్లు ఒప్పు కున్నాడు: "నీవు సజీవుడవగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను (మత్తయి 16:16). పౌలు జీవముగల దేవుని సంఘమును గురించి మాట్లాడుచున్నాడు" (I తిమోతి 3:15). మరల ఇట్లు చెబుతున్నాడు "విగ్రహములను విడిచిపెట్టి జీవముగల వాడును సత్యవంతుడునగు దేవుని వైపునకు తిరిగిరి" (I థెస్స 1:9). కొందరు దేవుడు చనిపోయినట్లు ప్రకటించిరి, కాని వారు ఆత్మీయంగా చనిపోయిన వారు. దేవుడు సజీవమైన వాడు. ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడు కాడని క్రీస్తు వారితో చెప్పెను (మత్తయి 22:33).

**8. దేవునికి సమస్తమును సాధ్యమే :** ఎవడు రక్షణ పొందగలడో అని శిష్యులకు బోధిస్తూ క్రీస్తు "ఇది మనుష్యులకు అసాధ్యమేగాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను" (మత్తయి 19:26).

**9. దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు :**

యేసు "నన్ను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు" అని చెప్పెను (మార్కు 10:18).

## 10. ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు.

యోహాను ఇట్లు వ్రాసెను "ఎవడును ఎప్పుడైనను దేవుని చూడలేదు, తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలుపరచెను" (యోహాను 1:18). దేవుడు పక్షపాతి కాదు (అపోస్తలు 10:34,35). అనాది కాలమునుండి సంగతులు తెలియపరచిన ప్రభువు (అపోస్త 15:18). యేసుక్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించును (రోమా 2:16). ఆయన మనకు నిత్యజీవము దయచేసెను (I యోహాను 5:11) ప్రథమంగా మనం మాట్లాడుకునే దేవుడు సర్వజ్ఞాని, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి, సర్వశక్తిమంతుడు ఆదియు అంతము లేనివాడు. ఆయనతో సరిపోల్చుకొనువాడు ఎవడును లేడు. ఆయనే ఆరాధించుటకు, కీర్తించుటకు, ఘనపరచుటకు మరియు మహిమ పరచుటకు ఇప్పుడు ఎల్లప్పుడును పాత్రుడైయున్నాడు.

దేవుడు మన ఆరాధనను కోరుకొంటున్నారు కాని ఆయనను గౌరవించుటకు మనలను ఎన్నటికి బలవంతము చేయరు. అలా ఎంచుకొన్నవాడు దానికి అనుగుణంగా ఆశీర్వదించబడతాడు. అయితే, ఆయన ఏదో రకం ఆరాధనను అంగీకరించరు. మనం ఆయనను ఆరాధించాలంటే ఆయన నిబంధనల ప్రకారము ఆరాధించాలి కాని మనకి నచ్చినట్లు కాదు. ఆయన వాక్యము ద్వారా ఏవిధమైన ఆరాధనను కోరుకొంటున్నారో వెల్లడించారు. మనము దానిని రాబోవు పాఠాలలో చూడగలము.

# 4. ఆరాధన విధములు

**(Kinds of Worship)**

క్రొత్త నిబంధన గ్రంథము చదివినట్లయితే మూడు రకాల ఆరాధనలు తెలియపరచబడినట్లు కనిపిస్తుంది. ఈ పాఠములో ఒక్కోదాని గురించి తెలిసికొనే ప్రయత్నము చేద్దాము. ఒక్కటి కంటే ఎక్కువ ఆరాధన విధములు లేఖనముల యందు పొందుపరచబడినవని గుర్తుచేసుకొను నిమిత్తము చేయుదము. ప్రభువు మనం దేనిలో నిమగ్నమవ్వాలని కోరుకొంటున్నారో తెలుసుకోవడానికి మనము ఈ వివిధ రకాల ఆరాధనలను అధ్యయనం చేయుదము. మరియు చివరిగా మనకు మనం తెలిసికోవాలి, మన చుట్టూ యున్న వ్యక్తులు ఆరాధించవచ్చు కాని వారి ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనది కాదని గ్రహించాలి.

**1. లేఖనములు అజ్ఞానకాలపు ఆరాధన గురించి మాట్లాడు తున్నాయి.** "పౌలు ఏథెన్సులో వారి కొరకు కనిపెట్టుకొని యుండగా, ఆ పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచి నందున అతని ఆత్మ పరితాపము పట్టలేకపోయెను. కాబట్టి సమాజ మందిరములలో యూదులతోను, భక్తిపరులైన వారితోను ప్రతి దినమున సంత వీధిలో తన్ను కలసికొనువారితోను తర్కించుచు వచ్చెను. ఎపికూరియులలోను స్తోయికులలోను ఉన్న కొందరు జ్ఞానులు అతనితో వాదించిరి. కొందరు ఈ వదరబోతు చెప్పునది ఏమిటని చెప్పుకొనిరి. అతడు యేసును

గూర్చియు పునరుత్థానమును గూర్చియు ప్రకటించెను గనుక మరికొందరు – వీడు అన్యదేవతలను ప్రచురించుచున్నాడని చెప్పుకొనిరి. అంతట వారు అతని వెంటబెట్టుకొని అరేయొపగు అను సభ యొద్దకు తీసుకొనిపోయి – నీవు చేయుచున్న యీ నూతన బోధ యెట్టిదో మేము తెలిసికొనవచ్చునా? కొన్ని క్రొత్త సంగతులు మా చెవులకు వినిపించుచున్నావు గనుక వీటి భావమేమో మేము తెలిసికొన గోరుచున్నామని చెప్పిరి. ఎథెన్సు వారందరును అక్కడ నివసించు పరదేశీయులును ఏదో యొక క్రొత్త సంగతి చెప్పుట యందును వినుట యందును మాత్రమే తమ కాలము గడుపుచుండువారు. పౌలు అరేయొపగు మధ్య నిలిచి చెప్పినదేమనగా – ఏథెన్సువారలారా, మీరు సమస్త విషయములలో అతి దేవతా భక్తిగలవారై యున్నట్లు నాకు కనబడుచున్నది. నేను సంచరించుచు మీ దేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దానిమీద తెలియబడని దేవునికి అని వ్రాయబడియున్నది. కాబట్టి మీరు తెలియక దేవునియందు భక్తి కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచురపరచు చున్నాను. జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైయున్నందున హస్తకృతములైన ఆలయములలో నివసింపడు. ఆయన అందరికిని జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు గనుక తనకు ఏదైనను కొదువ యున్నట్లు మనుష్యుల చేతులలో సేవింపబడువాడు కాడు. మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకని నుండి ప్రతి జాతి

మనుష్యులను సృష్టించి, వారు ఒకవేళ దేవునిని తడవులాడి కనుగొందురేమో యని, తన్ను వెదకు నిమిత్తము నిర్ణయ కాలములను వారి నివాస స్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు. మనమాయనయందు బ్రతుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె – మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు. కాబట్టి మనము దేవుని సంతానమైయుండి, మనుష్యుల చమత్కార కల్పనల వలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు. ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను; ఇప్పుడైతే అంతటను అందరును మారు మనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించు చున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు" (అపోస్తలు 17:16-31).

ఎథెన్సులో పౌలు విగ్రహారాధనను ఎదుర్కొన్నాడని ఇప్పుడు మీరు గమనించెదరు. ఇది అజ్ఞానంతో జరుగుతోందని చూపించడం ద్వారా అతను దానిని ఖండించాడు మరియు అతను వారికి నిజమైన మరియు సజీవమైన దేవుడిని బోధించడానికి ముందుకు సాగాడు. వారు ఎందుకు విగ్రహారాధన చేయుచున్నారు? ఎవరైనా ఎందుకు విగ్రహాలకు

నమస్కరిస్తారు? విగ్రహం అనేది రాతి, చెక్క లోహాలతో తయారుచేయ బడినది, కాని అది నిర్జీవమైనది మరియు ఆత్మలేనిది. అది చూడలేదు, వినలేదు, వాసన చూడలేదు, మాట్లాడలేదు, కదలలేదు, ఆలోచించలేదు లేదా ఆశీర్వదించలేదు. అటువంటి వస్తువు మరొకదానికి లేదా ఏదైనా వ్యక్తికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికి, అది చివరికి దేవుడిగా పరిగణించబడే విగ్రహం. పరలోకమందున్న తండ్రి గురించి తెలియని వారు మాత్రమే ప్రకృతికి సంబంధించిన ఏదైనా లేదా సజీవమైన లేక మృతి చెందిన మనుష్యుని విగ్రహానికి నమస్కరిస్తారు.

ఆనాటిలాగే నేడు కూడా మనుష్యులు విగ్రహారాధనను లోకంలో కొనసాగిస్తున్నారు. కాని ఎందుకు? సమస్య అలాగే ఉంది. జ్ఞానం మరియు తెలివితేటలు, సమాచారం ఉన్న వ్యక్తి క్రైస్తవుడు కాకపోయిన విగ్రహాన్ని లేదా ప్రతిమను పూజింపడు.

## 2. లేఖనాలు వ్యర్థమైన ఆరాధన గురించి మాట్లాడుతున్నాయి.

క్రీస్తు ఇట్లు చెప్పెను "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:9). మరల చెబుతూ "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడు కాని పరలోకమందున్న నా తండ్రి చిత్త ప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను

చూచి, ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్ములను ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును" (మత్తయి 7:21-23).

ప్రభువును వివిధ రకాలుగా ఆరాధించవచ్చని మరియు వారు నిజాయితీగా ఆరాధించినట్లయితే ఆ ఆరాధన అంగీకరింపబడుతుందని ఇప్పటికీ బహిరంగముగా బోధించబడుతుంది. ఇది నిజము కాదు. మనుష్యులు కల్పించిన పద్ధతులు, ఉపదేశములకు అనుగుణంగా ఆరాధించువారి ఆరాధన వ్యర్థము. వ్యర్థము అనే పదమునకు అర్థం శూన్యమైనది, ప్రయోజనములేనిది, పనికిరానిది. వేరే పదాలలో, అట్టి ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనది కాదు.

కేవలం కొద్దిమంది క్రీస్తు నామమున కూడుకొనినంత మాత్రాన వారి ఆరాధన అంగీకరించబడుతుంది అని అర్థం కాదు. మొదటిగా, వారు ఒక మత శాఖల సంఘ సభ్యులుగా కూడుకుంటే వారు క్రీస్తు నామములో కాదు గాని ఆ మత శాఖ పేరుతో కూడుకొంటున్నారు.

తదుపరి వారి మత శాఖ ఆరాధన వారి సంస్థ ప్రకారం నిర్వహించబడుతుంది. ప్రభువు ఇట్లు చెప్పుచున్నారు: తీర్పు దినమందు అనేకులు ఆయన ముందు నిలబడి ఆయన నామమున చేసిన అనేకమైన కార్యములను గుర్తుచేయుదురు, కాని వారు ఆయన చిత్తమునకు

విధేయత చూపని వారు గనుక, సంఘ సభ్యులు కాదు గనుక వారిని ఖండించి తిరస్కరించెదరు.

మీ ఆరాధన మనుష్యుల బోధన ప్రకారం ఉంటే, మీరు దేవుని వాక్యములో లేనటువంటి పనులు చేస్తున్నట్లయితే మీ ఆరాధన వ్యర్థమైనది, మరియు ప్రభువు అంగీకరించడు. కాబట్టి మీ పరిస్థితిని పరిశోధించుకోవడానికి ఇదే సమయము.

## 3. లేఖనములు నిజమైన ఆరాధన గురించి మాట్లాడుతున్నాయి.

క్రీస్తు ఆరాధన గురించి ఇలా చెప్పెను: "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4:24).

కొన్ని సంగతులను మనము ఇప్పుడు చూద్దాము. మొదటిగా ప్రభువు ఆరాధనకు పాత్రుడు. దీనిని మనము ముందు పాఠములో చదువుకొన్నాము. రెండవది, ఆయనను ఆరాధించువారు ఆయన విధించిన నిబంధనల ప్రకారం ఆరాధించాలి. దేవుడు ఆరాధించమని ఎవరిని బలవంతపెట్టరు, కాని ఆరాధించాలనుకొనేవారు ఇతరుల నిబంధనల ప్రకారం కాకుండా ప్రభువు నిబంధనల ప్రకారం ఆరాధించాలి. మూడవదిగా, ఆయనను ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించాలి. ఇప్పుడు దీని అర్థమేమిటి? మన ఆరాధన ఆత్మతో అంటే నిజాయితీగా, అర్థవంతంగా, వినయముగా ఆరాధించాలి అనునదియే. సత్యానికి సంబంధించి నంతవరకు లేఖనాలలో

వ్రాయబడిన సంగతుల ప్రకారం ఆరాధించుట అని అర్థము. ఇప్పుడు సులువుగా ఉంది కదా? కాని కొంత మందికి చాలా సులువు. వారు అన్ని రకాల ఆచారాలు, లాంఛనాలు వేడుకలు మొదలైనవి కొనసాగిస్తూ ఉంటారు కాని దేవుడు వాటిని కోరుకొనుట లేదు. ఆయన ఆజ్ఞాపించినట్లుగా తన ప్రజలు తమ హృదయములతో ఆరాధించాలని కోరుకొంటున్నాడు. క్రొత్త నిబంధనలో ఈ విధమైన ఆరాధన బోధింపబడినది, మన ముందు పాఠములలో ఆదిమ క్రైస్తవులు ఎలా ఆరాధించారో మరియు మనము ఎలా ఆరాధించాలో చూద్దాము. మనమందరము అలా చేసినప్పుడు మనమందరము ఒకేరీతిగా ఆరాధిస్తాము మరియు ప్రభువు మన ఆరాధనను అంగీకరిస్తారు.

# 5. ఆదిమ క్రైస్తవుల యొక్క ఆరాధన

**(Worship of Early Christians)**

మనుష్యులు ఎలా ఆరాధిస్తారో, ఎక్కడ ఆరాధిస్తారో, ఎప్పుడు ఆరాధిస్తారో, ఆరాధన క్రమము మొదలైనవి ఏమిటో గమనించుట చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అయితే నేటి దినాన చాలా సంఘాలు ఉన్నాయి మరియు వాటిలో వేర్వేరు ఆరాధనలు జరుగుతున్నాయి. ఎందుకు ఈ వ్యత్యాసం? ఈ వ్యత్యాసం ఉండాలా? మనకు ఎలా తెలుస్తుంది? మనము దేవునిని ఆరాధించే విధానం ఆయనకు అంగీకార యోగ్యంగా ఉందో లేదో అని తెలుసుకొనుటకు మంచి పద్ధతి ఏమిటంటే లేఖనాలలోకి వెళ్లి ఆదిమ క్రైస్తవులు ఎట్లు ఆరాధించారో గమనించుట.

పెంతెకోస్తును పండుగ దినమున సంఘము స్థాపించబడిన తరువాత గ్రంథము ఈ విధముగా తెలియజేస్తుంది. “వీరు అపోస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ఎడతెగక యుండిరి” (అపో 2:42). ఈ శిష్యులు లేదా క్రైస్తవులు అపోస్తలుల బోధయందు ఎడతెగక యుండిరి. వారు ఏమి చేసిరి? అయితే అన్నీ ఇక్కడ వ్రాయబడలేదు కాని కొన్ని వ్రాయబడెను. అవి ఏమిటంటే సహవాసము, కానుకలు ఇచ్చుట, రొట్టె విరుచుట లేదా ప్రభురాత్రి భోజనము మరియు ప్రార్థనలు.

అటు తర్వాత పౌలు పర్యటనలో ఉన్నప్పుడు, త్రోయగుండా వెళ్లుచున్నప్పుడు స్థానిక క్రైస్తవులతో ఆరాధించుటకు సుదీర్ఘకాలం

ఆగిపోయెను. మనము ఈ క్రింది నివేదికను చదువగలము: "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడు చుండెను (అపో 20:7). ఇక్కడ మనం గమనించినట్లైతే ఆదివారము వారములోని మొదటి దినము. పౌలు సోమవారం వచ్చినప్పటికీ సంఘస్తులతో ఆరాధన చేయు నిమిత్తము వారం పర్యంతం ఉండి శనివారం తరువాత వారంలో మొదటి దినమున, ప్రభువు నియమించిన దినమున ఆరాధించుటకు అక్కడ ఉండెను అని స్పష్టంగా కనబడుతుంది. ఇంకా శిష్యులు లేదా క్రైస్తవులు రొట్టె విరుచుటకు లేదా ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడానికి ఒకచోట చేరిన దినం ఇదేనని చెబుతుంది. చివరిగా పౌలు ఈ అవకాశాన్ని వాడుకుని వారికి బోధించి తరువాత తన దారిన వెళ్లెను.

I కొరింథి 10 మరియు 11వ అధ్యాయాలలో ప్రభురాత్రి భోజనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కొరింథులో ఉన్న సహోదరులకు వ్రాస్తున్నాడు. మనం గమనించుదాం. "నేను మీకు అప్పగించిన దానిని ప్రభువు వలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగింపబడిన రాత్రి యొక్క రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి దానిని విరిచి యిది మీ కొరకైన నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తమువలనైన క్రొత్త నిబంధన మీరు దీనిలోనిది త్రాగు నప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని

చేయుడని చెప్పెను. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్ర లోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుదురు. కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించు కొనవలెను; ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనికి త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు. చాలామంది నిద్రించుచున్నారు" (I కొరింథి 11:23-30). ఇప్పుడు ఇక్కడ పేర్కొన్న కొన్ని ప్రధాన అంశాలను చూద్దాము.

1. పౌలు ప్రభువు వలన దీనిని పొందాడు.

2. పౌలు క్రీస్తు శరీరాన్ని సూచించే రొట్టెను, రక్తాన్ని సూచించే పాత్రను గురించి మాట్లాడాడు.

3. క్రీస్తు యొక్క శరీరాన్ని రక్తాన్ని జ్ఞాపకము చేసికొనుటకై దీనిలో పాలుపంచుకోవాలని అంటున్నాడు.

4. అలా చేయుట ద్వారా అంటే మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు.

5. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు.

6. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను. అలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. వారి జీవితంలో పాపం కారణంగా వారు ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడానికి సిద్ధంగా లేకుంటే వారు దేవునితో విషయాలను సరిదిద్దుకొని, ఆపై ముందుకు వెళ్ళి ప్రభురాత్రి భోజనంలో పాల్గొనవచ్చు అనే ఆలోచన ఉంది. ఒక వ్యక్తి తాను జీవించాల్సిన విధానంలో జీవించకుండా ప్రభురాత్రి భోజనంలో పాలుపొందకూడదు, అలా జీవించి ప్రభురాత్రి భోజనంలో పాలుపొందకుండా ఉండకూడదు. అందువలన ఒకని జీవితంలో ఏదైతే లోపము ఉందో అది ఉండకూడదు, దానిని తీసివేయాలి. ఆపై ఆ వ్యక్తి విశ్వాసము కలిగిన క్రైస్తవునిగా ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకొనే స్థితిలో ఉంటాడు.

7. ప్రతి మనుష్యుడు తాను ప్రభురాత్రి భోజనంలో పాల్గొనేముందు తన్ను తాను పరీక్షించుకొనవలెనని పౌలు చెప్తున్నాడు. దేవుడు హృదయములను పరిశోధించగలడు, సంఘ సభ్యులైన మనము ఆవిధముగా చేయలేము.

కాబట్టి వక ఒ్యక్తికి తీర్పు తీర్చే హక్కు మనకు లేదు, అయితే బైబిలు బోధిస్తున్న ప్రకారము తమ స్వంత పరిస్థితిని పరీక్షించి తెలిసికోవడం ఒక వ్యక్తి యొక్క విధి.

అలాగే I కొరిథి 11 లో పౌలు కొరింథీయులను ప్రభురాత్రి భోజనమును ఒక విందుగా తయారు చేసి దానిని అపహాస్యం చేసినందుకు ఖండించాడు. తినుట, త్రాగుట వారి స్వంత యింటిలో చేసుకొనవలెనని ఆరాధనకు కూడివచ్చినప్పుడు భౌతిక సంబంధమైన ఉద్దేశ్యంతో కూడుకొనకూడదు అని వారికి సూచించెను. ఈ దినమున కూడా అది వాస్తవమైయున్నది. క్రైస్తవులు ఆరాధనలో నిష్టగా పాల్గొనాలి. వీరు క్రీస్తు యొక్క శరీరాన్ని మరియు రక్తాన్ని జ్ఞాపకము చేసికొనుటకే ప్రభురాత్రి భోజనంలో పాల్గొనాలి కాని వేరొక ఉద్దేశముతో కాదు.

I కొరిథి 16:1,2 లో పౌలు ఇచ్చుట అనే అంశం గురించి వ్రాస్తూ "పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను". మరల వ్రాస్తూ "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించు కొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చు వానిని ప్రేమించును" (II కొరింథి 9:6,7). దీని ప్రకారము దేవుని బిడ్డలు తప్పక కానుకలు ఇవ్వాలి. మనము ఈ విషయాలు కూడా నేర్చుకొనగలము.

1. వారంలోని మొదటి దినమున దీనిని ఇవ్వవలెను

2. క్రైస్తవులందరూ ఇవ్వవలెను.

3. వారు వర్ధిల్లినకొలది హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇవ్వవలెను.

4. వారు ఇచ్చుట వారి అభివృద్ధి చెందిన దాని మీద ఆధారపడి ఉంటుంది. క్రొత్త నిబంధనలో ఎక్కడా దశమ భాగము గురించి ప్రస్తావించబడలేదు, ఇంతే ఇవ్వాలి అనే పరిమితిని మనం చూడము.

5. వారు ముందుగా హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను.

6. వారు సణుగుకొనకయు, బలవంతముగా కాకయు ఇయ్యవలెను.

7. సంతోషముతో ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును.

క్రొత్త నిబంధనలోని చాలా లేఖనాలు దేవునికి కీర్తనలు పాడుట గురించి వ్రాయబడ్డాయి. పౌలు మరియు సీలయు (అపో 16:25) ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి. కాని దేవుని ప్రజలు వారంలో మొదటి దినమున పాటలు పాడుటకు కూడు కొనిరని మనకు ఒక్క ఉదాహరణ కూడా లేదు. అయినప్పటికి కొంతమంది ప్రేరేపించబడిన క్రైస్తవులు పాడమని ఆజ్ఞాపించిరి (ఎఫెస్సీ 5:19; కొలస్సీ 3:16).

మరియు మొదటి శతాబ్దపు క్రైస్తవులు నిమగ్నమైన ఆరాధన చర్యలలో ఇది ఒకటి.

ఇప్పుడు ఇవన్నీ ఒకచోట చేర్చినట్లయితే దేవుని ప్రజలు ప్రతీ ఆదివారమున అనగా వారంలో మొదటి దినమున ప్రార్థన చేయుటకు, బైబిలు అధ్యయనం చేయుటకు, పాడుటకు ప్రభు రాత్రి భోజనంలో పాలుపంచుకొనుటకు మరియు కానుకలు ఇచ్చుటకు కూడుకొని యుండిరి. మనం వేరే దేనిని గురించి చదువము. పలు లౌకిక రచనలు అప్పటి కాలమునుండి భద్రపరచబడినవి. అదే తెలియజేస్తాయి. కాబట్టి మనకు ఆ కాలములో క్రైస్తవులు దేవుని ఆరాధించుటకు ఏమి చేసిరో తెలుసుకున్నాము. మనము కూడా అట్లు చేయుదమా?

# 6. ఆరాధన దినము

**(The Day of Worship)**

క్రొత్త నిబంధనలోని ఆరాధన యొక్క ప్రాముఖ్యతే కాకుండా దేవుడు మనము ఏదినమున ఆరాధించుటకు కూడుకొనవలెనో చెప్పెను. అది ఏరోజు?

సబ్బాతు దినము ఇప్పటికీ ఆరాధించే దినంగా మనిషిపై కట్టుబడి ఉందని బోధించే వారు ఉన్నారు. ఇది నిజమేనా? II కొరింథి 3; కొలస్సీ 2:14, హెబ్రీ 9:16,17 మరియు హెబ్రీ 10:9 గమనించుడి. పౌలు సబ్బాతు దినమున యూదులను కలిసాడని వాదించారు. ఇది నిజం కావచ్చు కాని అతను ఆరాధన కొరకు కలిసికొనినట్లు ఎక్కడా పేర్కొనలేదు లేదా సూచించలేదు, దాని బదులుగా దేవుని చిత్తాన్ని వారికి బోధించే అవకాశం కోసం కలిసాడు.

సబ్బాతుదినం ఆరాధించేదినం కాకపోతే మరి ఏదినం? మనము క్రొత్త నిబంధన లేఖనాలు చూస్తే ఒక్కటి కన్నా ఎక్కువ లేఖన భాగాలు మన ఈ ప్రశ్నకు సమాధానం ఇస్తాయి. ముందుగా మనం క్రొత్త నిబంధన క్రైస్తవుల గుంపును ఉదాహరణగా తీసుకొని వారు ఏదినమున ఆరాధించుటకు కూడుకొనిరో మనము చూద్దాము. ఉదాహరణకు పౌలుత్రోయ గుండా ప్రయాణిస్తున్నప్పుడు అక్కడ స్థానిక సంఘస్తులతో ఆరాధించుటకు కొద్ది దినములు ఆగిపోయెనని గ్రంథము తెలియ జేస్తుంది. ఇప్పుడు మనం లేఖన భాగాన్ని చదువుదము.

"ఆదివారమున మేము రొట్టె విరచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు వస్తిరించి మాటలాడు చుండెను" (అపోస్తలు 20:7). అపోస్తలు 20:6 లో పౌలు అచ్చట వారి యొద్ద ఏడు దినములు గడిపెను అనే విషయాన్ని మనము గమనించ వలసినదైయున్నది. అంటే అతడు సబ్బాతు లేదా శనివారం కూడా అక్కడే ఉన్నారు కాని అతడు ఆ రోజున క్రైస్తవులను కలిసికొన్నట్లు రికార్డులో చెప్పబడలేదు కాని ఆదివారమున లేదా సబ్బాతు దినం మరుసటి దినమున కలిసికొన్నాడు. ఇప్పుడు దీనియొక్క ప్రాముఖ్యత ఏమిటంటే పౌలు సబ్బాతు దినమున ఆరాధించుటకు వెళ్ళలేదు కాని ప్రభువు ఆరాధనకు నియమించిన దినమున వారితో ఉండుటకు వెళ్ళెను. ఆ దినము ఆదివారము.

వారంలో మొదటి దినము ఏమిటి? అలాగే ధర్మశాస్త్రం ప్రకారం సబ్బాతు దినము వారంలో ఏడవ రోజు. అంటే సబ్బాతు దినం వారంలో ఏడవ రోజైతే మరియు ప్రతివారంలో ఏడు రోజులు మాత్రమే ఉన్నట్లయితే సబ్బాతు దినం తర్వాత వెంటనే వారంలోని మొదటి దినం, వారంలోని రెండవ దినము మొదలైనవి వస్తాయి. వాస్తవానికి ఆధునిక కాలంలో ఆదివారమని అంటాము మరియు ఆదివారం వారంలోని మొదటి దినముగా జాబితా చేయబడినది.

ఎందుకు వారంలోని మొదటి దినము? మోషే ధర్మశాస్త్రం ప్రకారం దేవునిని ఆరాధించే దినం సబ్బాతు దినము లేదా వారంలోని ఆఖరి దినము. క్రీస్తు చట్టప్రకారం దేవునిని ఆరాధించే దినం

ఆదివారము లేదా వారంలోని మొదటి దినము. అంటే ప్రభువు మొదట వస్తారు కాని ఆఖరున కాదు (మత్తయి 6:33). దీనిని కొనసాగిస్తూ రెండవదిగా అపోస్తలుడైన పౌలు కొరింథి సహోదరులకు చందా ఏ దినమున ఇవ్వాలి అనే విషయాన్ని నిర్దేశిస్తూ "పరిశుద్ధులకొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" అని చెప్పాడు (I కొరింథి 16:1,2).

కాని ఆదివారముననే వర్ధిల్లిన కొలది చందా పోగు చేయమని ఎందుకు నిర్ణయించబడినది? ఎందుకంటే ఈ దినం ఆరాధన దినం గనుక అందరు కూడుకొని ఉన్నప్పుడు చందా పోగు జేయబడుటకు అనుకూల సమయముగా ఎంచబడినది.

ఆరాధన దినము సబ్బాతు రోజు అయితే అప్పుడు పౌలు వారిని చందా పోగు చేయడానికి మరుసటి దినమున మళ్లీ సమావేశమవమని కోరడు. మరోవైపు ఎవరైతే ఆరాధించే రోజు శనివారం అని ఉపదేశిస్తున్నారో, మళ్ళీ ఆదివారమున మరల వచ్చి చందా విషయమైన దేవుని ఆజ్ఞకు లోబడతారా?

తరువాత యోహాను ప్రభువు దినము వారములో మొదటి దినము అని మాట్లాడెను. ఇలా చెప్పెను "ప్రభువు దినమందు ఆత్మవశుడనై యుండగా" (ప్రకటన 1:10). ప్రతి దినము ప్రభువు దినము అన్నది

ఒక కోణంలో నిజమే కాని యోహాను ఈ రోజు గురించి ప్రత్యేకముగా మాట్లాడుచున్నాడు. ప్రభువు దినము ఇక్కడ ఆరాధన దినం లేదా వారంలోని మొదటి దినము. లేకపోతే అతడు ఎందుకు ప్రభువు దినమని పేర్కొంటాడు?

కాని ఎందుకు వారంలోని మొదటి దినమునకు అంత ప్రాముఖ్యత? ఇది ధర్మశాస్త్రములో మార్పును మరియు ప్రభువు మొదటి స్థానములో రావాలనే వాస్తవమును సూచిస్తుంది.

ఇది ఎందుకు ముఖ్యమైనది అనేదానికి అనేక ఇతర కారణాలు ఉన్నాయి.

**1. క్రీస్తు వారంలో మొదటి దినమున పునరుత్థానం చెందారు:** క్రీస్తు పునరుత్థానపు ఉదయమున గ్రంథము ఈ విధముగా తెలియజేస్తుంది "విశ్రాంతి దినము గడచిపోయిన తరువాత ఆదివారమున, తెల్లవారుచుండగా మరియయు వేరొక మరియయు సమాధిని చూడవచ్చిరి" (మత్తయి 28:1). కొంచెము సమయము తరువాత అదే దినమున "ఆదివారము సాయంకాలమున శిష్యులు యూదులకు భయపడి, తాము కూడియున్న యింటి తలుపులు మూసికొని యుండగా యేసువచ్చి మధ్యను నిలిచి మీకు సమాధానము కలుగునుగాక అని వారితో చెప్పెను" (యోహాను 20:19).

**2. క్రీస్తు మరల ఆయన శిష్యుల యెదుట వారంలో మొదటి దినమున ప్రత్యక్షమాయెను :**

వారంలోని మొదటి దినమున సమాధినుండి లేవడమేగాక ఆయన తన శిష్యుల యెదట ఆ దినముననే ప్రత్యక్షమాయెను. కాని మరియొక ఆసక్తికరమైన విషయమేమిటంటే మరల ఆయన శిష్యుల యెదుట వారంలోని మొదటి దినమున ప్రత్యక్షమాయెను. “ఎనిమిది దినములైన తరువాత ఆయన శిష్యులు మరల లోపల ఉన్నప్పుడు తోమా వారితో కూడా ఉండెను. తలుపులు మూయబడియుండగా యేసు వచ్చి వారి మధ్యను నిలిచి మీకు సమాధానము కలుగునుగాక అనెను” (యోహాను 20:26). క్రీస్తు ఆయన శిష్యులకు వారంలోని మొదటి దినమున ప్రత్యక్షమైనప్పుడు మరల ఎనిమిది రోజుల తరువాత ప్రత్యక్షమైనప్పుడు అది రెండవ సారి ప్రత్యక్షమైనప్పుడు ఏ దినము అయి ఉంటుంది? వారంలోని మొదటిదినమే కదా! లేఖనాలు దీని గురించి పదే పదే చెప్పుటకు అర్ధం ఈ దినం క్రీస్తు చట్టం క్రింద చాలా ప్రాముఖ్యమైన దినముగా పరిగణించబడుతుంది కాబట్టి. అది దేవుని ఆరాధించే దినమైయున్నది.

### 3. సంఘము వారంలో మొదటి దినమున ప్రారంభమైనది (అపోస్త 2).

పెంతెకోస్తు దినము పస్కాపండుగ అయిన ఏబది రోజుల తరువాత వచ్చెను మరియు క్రీస్తు పునరుత్థానము చేయబడిన దినమై యున్నది. క్రీస్తు వారంలోని మొదటి దినమున సమాధినుండి లేస్తే మరియు పెంతెకోస్తు పస్కా పండుగ అయిన ఏబది రోజుల తరువాత వస్తే మరి పెంతెకోస్తు అను పండుగ ఏ దినమున వచ్చినది? వారంలోని

మొదటి దినమున వచ్చినది. పెంతెకోస్తు దినము ప్రత్యేకత ఏమిటి? ఏమిటంటే ఇది వారంలోని మొదటి దినము మరియు ఈ దినమున క్రీస్తు సంఘము స్థాపించబడినది. అదే కాకుండా చాలా ప్రాముఖ్యమైన సంగతులు ఈ దినమున జరిగినవి. ఉదాహరణకు పరిశుద్ధాత్మ దేవుడు దినమున వచ్చెను, మొదటి ఈ సువార్త దినమున ప్రకటింపబడినది, విధేయత చూపించి బాప్తీస్మము పొందిన ఆత్మలు ఈ దినాన రక్షింపబడి సంఘముతో చేర్చబడిరి. అందుమూలమున ఈ దినమును అశ్రద్ధ చేయకూడదు.

ఇప్పటికి మనము ప్రభువు వారంలో మొదటి దినమున ఆరాధించుటకు నిర్దేశించెను అని మనము తెలుసుకొనగలము. ఆదిమ క్రైస్తవులు ఈ దినమున సమావేశమవడం; వారిని ఇచ్చుటకు ఆజ్ఞాపించడం ఉదాహరణగా మనము చూడగలము. ఇవి చూచుట ద్వారా మనలో ఉన్న సందేహాలు తొలగించుకోవాలి. ఇతర సంగతులుతో పోలిస్తే ప్రభువుకి మనం ముందు ప్రాధాన్యత ఇవ్వాలి. అందువలన వారంలోని మొదటి దినమున క్రైస్తవులు సమాజముగా కూడుకొని ఆయనను ఆరాధించి, వారి కొరకు దేవుని కుమారుడు చేసిన త్యాగం గుర్తు చేసుకొనుట ఎంతైనా అవసరము.

# 7. ఆరాధన క్రమము

**(The Pattern of Worship)**

ఈ ఆధ్యాత్మిక లోకంలో ఈ దినాన చాలా రకాల ఆరాధనలు జరుగుచున్నవి. కేథలిక్‌లు వారి స్వంత ప్రత్యేకమైన ఆరాధన విధానము కలిగి ఉన్నారు. అలాగే పలు మత శాఖలు అనేకమైన ఆరాధన క్రమములను ఆచరింతురు. అంటే మీరు వారం వారం అనేక సంఘాలకు వెళ్ళి అనేక ఆరాధన సేవలు చేయవచ్చు. ఎందుకు ఇలా? ప్రభువు ఉద్దేశించిన మార్గము ఇదేనా?

ఒకే ఒక్క సంఘము ఉన్నదని అది ప్రభువుకి చెందినదని బైబిలు బోధిస్తుంది (ఎఫెస్సీ 4:4; మత్తయి 16:18). సంఘము కొరకు ఆరాధన క్రమము క్రొత్త నిబంధనలో ఉన్నది. ఇది వాస్తవం మరియు ఇది ప్రభువు యొక్క సంఘము కాబట్టి ఆరాధించుటకు ఆజ్ఞాపించబడినది, క్రమము కూడా అదే విధంగా ఉంటుంది.

ఈ దినాన ప్రభువు తన ప్రజలను ఎలా ఆరాధించాలని కోరుకొంటున్నారో తెలిసికోవడానికి మనం క్రొత్త నిబంధనకు వెళ్లాలి. అంతకన్నా తెలిసికోవడానికి ఏ మార్గము లేదు. మనం క్రొత్త నిబంధనకు వెళ్లుట ద్వారా ప్రభువు మనం ఆరాధనలో ఏమి చేయాలని నిర్దేశించారోఖచ్చితముగా తెలుసుకొనుటకు అవకాశముంది. ఈ క్రింది పేర్కొన్న విషయాలను గ్రంథము వెల్లడి పరుస్తుంది.

**1. దేవుడే ఆరాధింపతగినవాడు :**

సాతాను వలన శోధింపబడిన క్రీస్తు ఇలా చెప్పెను: "ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రమే సేవింపవలెను" (మత్తయి 4:10).

**2. ఆరాధన దినము వారంలో మొదటి దినము :**

వారంలోని మొదటి దినమున శిష్యులు కూడుకొనుటకు ఆజ్ఞాపింపబడిరి (I కొరింథి 16:2). "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తనయొద్ద కొంత సొమ్ము నిలువచేయవలెను".

**3. క్రైస్తవులు ప్రభువును ఆరాధించ బద్ధులైయున్నారు :**

మనకు దీని గురించి ఉదాహరణలు కలవు. "వీరు అపోస్తలుల బోధయందును సహవాస మందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి (అపో 2:42). "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను (అపో 20:7).

**4. మనము ఎట్లు ఆరాధించాలో తెలుపబడియున్నది :**

క్రీస్తు చెప్పెను "అయితే యధార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించుకాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నాడు" (యోహాను 4:23,24).

**5. ఐదు ఆరాధన యొక్క అంశములు స్పష్టంగా నిర్దేశింపబడ్డాయి.**

అవి ఏవనగా బైబిలు పఠనము (II తిమోతి 2:15), ప్రార్థన (అపో 2:42), కీర్తనలు పాడుట (ఎఫెస్సీ 5:19), ప్రభురాత్రి భోజనం (మత్తయి 26:26-28) మరియు కానుకలు ఇచ్చుట (II కొరింథి 9:6,7). ఈ ఆరాధన చర్యలే క్రొత్త నిబంధనలో చదువగలము. కాబట్టి మనం వీటికే పరిమితమవ్వాలి.

**6. మనము ఆరాధించుటకు సమాజముగా కూడుకొనుట మానకూడదు అని చెప్పబడియున్నది :**

హెబ్రీ గ్రంథకర్త ఇలా చెప్తున్నాడు : "కొందరు మానుకొను చున్నట్లుగా సమాజముగా కూడుకొనుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకని నొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:25).

**7. ఆరాధించు విధానము సులువైనది :**

ఇందులో నిమగ్నమవ్వడం ఎవరికీ కష్టతరం గాదు కాని అందరూ పాలుపంచుకొనుటకు ఆహ్వానించబడిరి.

**8. ఆరాధన కార్యక్రమము పూర్తిగా ప్రభువు యొక్క వాక్యోపదేశాల మీద ఆధారపడి ఉన్నది.**

మనము బోధించిన యెడల దైవోక్తులను బోధించినట్లు బోధింపవలెను (I పేతురు 4:11). క్రీస్తు సంఘము అసాధారణమైనది. ఎందుకంటే అది క్రొత్త నిబంధన ఆరాధన క్రమమును అనుసరించును. అందువలన మత శాఖల గుంపులు కలిగియున్న కొన్ని సంగతులు మన ఆరాధనలో ఉండవు. ఉదాహరణకు ఇవి మనము కలిగియుండము:

1. యంత్రముల సహాయముతో చేసే వాద్య సంగీతము మనము కలిగియుండము. మనము దేవునికి స్తుతులు పాడాలి అని క్రొత్త నిబంధన బోధిస్తుంది. పౌలు చెప్తున్నాడు "ఒకనినొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచూ కీర్తించుడి (ఎఫెస్సీ 5:19). మనము దీనిని గురించి ఎక్కువగా పాడుట అనే పాఠంలో చూడగలము.

2. పౌలు కొరింథీయులకు వ్రాస్తూ "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలెను; అలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను" (I కొరిథ 11:28).

3. మనము దశమ భాగాన్ని పాటించము. పౌలు మరల వ్రాస్తూ మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది ఇయ్యవలెను అని చెప్పెను (I కొరింథి 16:2).

4. ప్రభువు దినమున తప్ప వేరొక దినమున కానుకలు

పోగుచేయచు చాలా మత శాఖలు ఒకటి లేదా రెండుసార్లు లేదా కూడుకొన్నప్పుడు కానుకలు పట్టెదరు. అది ఆదివారం కాకపోయినా అట్లు చేయుదురు. కాని క్రైస్తవులకు వారంలో మొదటి దినమున కానుకలు ఇవ్వమని ఆజ్ఞాపింపబడినది (I కొరింథి 16:2).

5. మనకు గాయకబృందం మరియు ప్రత్యేక గానములు ఆరాధనలో పాడుటకు లేదు. ప్రతి వ్యక్తిగత క్రైస్తవుడు పాటలు పాడాలి కాబట్టి సంఘమంతా కలిసి పాడాలి అని వాక్యము తెలియజేస్తుంది. పౌలు చెప్తున్నాడు "నేను భాషతో ప్రార్థన చేసిన యెడల నా ఆత్మ ప్రార్థన చేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు. కాబట్టి ఆత్మతో పాడుదును, మనస్సుతో పాడుదును" (I కొరింథి 14:14,15).

6. క్రిస్మిస్, ఈస్టరు అను ప్రత్యేకమైన దినములు దేవుని ఆరాధించుటకు మనము కలిగియుండము. పౌలు గలతీ సోదరులను హెచ్చరిస్తున్నాడు. "మీరు దినములను, మాసములను, ఉత్సవ కాలములను, సంవత్సరములను, ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమై పోవునేమో అని మిమ్మును గూర్చి భయపడు చున్నాను" (గలతీ 4:10,11).

7. మనము ప్రభురాత్రి భోజనం నెలకొకసారి లేదా మూడు నెలల కొకసారి, సంవత్సరానికి కొకసారి కలిగియుండము. మనము ప్రభురాత్రి భోజనము ప్రతి ఆదివారమున లేదా వారంలోని మొదటి దినమున ఆచరింతుము. ఆదిమ క్రైస్తవులు ఈ విధంగా చేసిరని మనము చదువగలము (అపోస్తలు 20:7). ఏ వారంలో మొదటి దినము?

ఏది అని చెప్పడానికి ఎవరికి అధికార మియ్యబడినది? ప్రతి వారంలో మొదటి దినము ఉన్నది కాబట్టి అంత తరచుగా మనము ప్రభురాత్రి భోజనములో పాలుపంచుకోవాలి. మనము వాక్యమును చదువు కొనుటకు, ఇచ్చుటకు సమావేశమైనప్పుడు ప్రభురాత్రి భోజనములో పాలుపంచుకొందుము.

8. మనము ఎటువంటి ఆచారాలు మరియు సాంప్రదాయాలు దేవుని ఆరాధించుటకు పాటించము. పేతురు చెప్తున్నాడు "పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్టుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదు (I పేతురు 1:18). పౌలు ఇంకా చెప్పెను "ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోక సంబంధమైన మూల పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానము చేత మిమ్మును చెరపట్టుకొని పోవు వాడెవడైనా ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి" (కొలస్సీ 2:8).

**9. మనము మనుష్యుల పద్ధతులు, ఆజ్ఞలు అనుసరించము.** అపోస్తలుడు వ్రాసెను "మీరు క్రీస్తుతో కూడ లోకము యొక్క మూల పాఠముల విషయమై మృతి పొందిన వారైతే లోకములో బ్రతుకు చున్నట్లుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి చేతపట్టుకొన వద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? అవన్నియు వాడుకొనుట చేత నశించిపోవును (కొలస్సీ 2:20-22).

**10. మనము పాత నిబంధన ధర్మశాస్త్రము ననుసరించి ఆరాధించము.** చాలామంది ధర్మశాస్త్రమునకు, విశ్రాంతి దినము, దశమ భాగము, వాయిద్య సంగీతముల కొరకు వెళ్లుదురు కాని ఇది గ్రంథములో ఆ భాగాన్ని దుర్వినియోగం చేయడమే.

ఆ చట్టానికి ఇకపై మనము కట్టుబడియుండము (II కొరింథి 3; హెబ్రీ 10:9, యోహాను 1:17). అందువలన మనము అదనముగా ఏమి కలుపకుండా, తీసివేయకుండా ప్రత్యామ్నాయం లేకుండా క్రొత్త నింబధనను అన్ని విధాలుగా అనుసరించాలి (ప్రకటన 22:18,19; గలతీ 1:7-9). ఇది పూర్తిగా మనిషిని మంచి పని చేయుటకు సిద్ధపరుస్తుంది (II తిమోతి 3:16,17).

జీవముకు మరియు దైవ భక్తికి సంబంధించిన అన్ని విషయాలు దాని పేజీలలో ఉన్నవి (II పేతురు 1:3).

అందరూ ఈ విధమైన ఆరాధన క్రమము తట్టు తిరిగినట్లయితే అలాగే మతం పేరు చెప్పి చేసే అన్ని కార్యములనుండి తిరిగినట్లయితే మనకు ఐక్యత కలుగుతుంది. ఖచ్చితంగా ప్రభువు నన్ను ఒకరకంగా మిమ్ములను ఒకరకంగా ఆరాధించుటకు ఆజ్ఞ ఇవ్వలేదు. కాని మనము అందరమూ ఒకే విధమైన ఆరాధన చేయవలసిన వారమైయున్నాము.

మనము ఆయన మనకు ఇచ్చినటువంటి నిజమైన ఆరాధన క్రమము పాటించినట్లయితే మనము అందరము ఒకే విధంగా దేవునిని ఆరాధించగలము.

# 8. బైబిలు అధ్యయనము

**(Bible Study)**

క్రొత్త నిబంధనలో వ్రాయబడిన ఐదు ఆరాధన చర్యలలో ఒకటి బైబిలు పఠనము. మనము ఆజ్ఞాపించబడడమే కాకుండా ఆరాధనకు సంబంధించి ఆదిమ క్రైస్తవులు బైబిలు అధ్యయనం కొరకు ఎక్కడ కూడుకున్నారో అనేదానికి ఉదాహరణలు ఉన్నాయి.

బైబిలు పఠనము ఏ సమయములోనైనను వ్యక్తిగతంగా లేదా సమూహంగా ఉండవచ్చుకాని ఇక్కడ మనము ప్రత్యేకంగా వారంలో మొదటి దినమున ఆరాధనలో జరిగించవలెను. అలాచేయడం ద్వారా దేవుడు మనతో తన వాక్యము ద్వారా మాట్లాడును.

ఈ ఆరాధనయొక్క భాగము మనము బైబిల్ చదువుట ద్వారా లేఖనాలను అధ్యాయనం చేయుట ద్వారా దేవుడు మనతో తన వాక్యము ద్వారా మాట్లాడును.

ఈ ఆరాధన యొక్క భాగములోకి మనము బైబిలు చదువుట ద్వారా, లేఖనాలను అధ్యయనం చేయుట ద్వారా లేదా దేవుని వాక్యము ప్రసంగం వినుట ద్వారా ప్రవేశింపవచ్చును. అపోస్తలు 20:7 లో పౌలు త్రోయలో వారు ఆరాధనకు కూడుకొనినప్పుడు ప్రసంగించెను అని వ్రాయబడెను. "వెంటనే సహోదరులు రాత్రి వేళ పౌలును సీలను బెరయకు పంపించిరి. వారు వచ్చి యూదుల సమాజ మందిరములో

ప్రవేశించిరి. వీరు థెస్సలోనికలో ఉన్న వారికంటే ఘనులైయుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి” (అపోస్తలు 17:10-12). అందుచేత వారిలో అనేకులు, ఘనతగల గ్రీసు దేశస్థులైన స్త్రీలలోను పురుషులలోను చాలామంది విశ్వసించిరి. “లేఖనములయందు మీకు నిత్య జీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవేనన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి” అని క్రీస్తు బోధించెను (యోహాను 5:39).

పౌలు యువ బోధకునికి (తిమోతి) కిట్లు ఉద్బోధించెను “దేవుని యెదుట యోగ్యుని గాను, సిగ్గుపడ నక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము” (II తిమోతి 2:15). క్రీస్తు చెప్పెను “నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచ బడుదురు” (మత్తయి 5:6). మరల చెప్పెను “అందుకాయన మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాట వలనను జీవించును” అని వ్రాయబడియున్నదనెను (మత్తయి 4:4).

మనము చదువుటే కాకుండా సరైనదానిని చదువుట ఎంతో ప్రాముఖ్యమైనది. మనం వినే బోధకు లేక బోధనకు అదే వర్తిస్తుంది. అపోస్తలుడైన పౌలు ఇట్లు చెప్పెను “కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తు గూర్తిన మాట వలన కలుగును”. మనం

లోపంతో కూడినది వినినట్లయితే మనం లోపాన్ని విశ్వసిస్తాము ప్రత్యేకించి మనము పరిశోధించి తెలుసకొనకపోతే కాని మనము సత్యమును వినినట్లయితే సహజంగానే మనము విశ్వసిస్తాము.

దేవుడు ఈ దినాన మనతో మాట్లాడుచున్నారు. తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మాట్లాడుచున్నారు (హెబ్రీ 1:1,2). యేసుక్రీస్తు రూపాంతరము చెందిన కొండ మీద దేవుడు స్వయంగా ఇట్లు చెప్పారు: యేసుక్రీస్తు గురించి "ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను, ఈయన మాట వినుడి" (మత్తయి 17:5). క్రీస్తు దేవుని వాక్యము పలికెను "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడు నా మాట గైకొనును, అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యెద్దకు వచ్చి వాని యొద్ద నివాసము చేతుము. నన్ను ప్రేమింపనివాడు నా మాటలు గైకొనడు. మీరు వినుచున్న మాట నా మాటకాదు, నన్ను పంపిన తండ్రిదే" (యోహాను 14:23,24). అప్పుడు ఇది వ్రాయబడెను "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని. యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను" (యోహాను 20:30,31). ఇంకా అన్ని లేఖనాలు దేవుని ప్రేరణతో ఇవ్వబడ్డాయి మరియు మానవుని మంచి పని కొరకు పూర్తిగా సిద్ధపరుస్తాయి (II తిమోతి 3:16,17;

యాకోబు 1:25). పైన చెప్పబడినది చూస్తే వాస్తవము, అలాగే మనము ప్రభువు దినమున దేవుని వాక్యము పఠించుటకు ఎందుకు సమావేశ మవ్వాలి అనుటకు మనకి చాలా కారణాలు ఉన్నాయి.

**1. మనము దీనిని చేయాలి ఎందుకంటే అది దేవుని వాక్యము** (హెబ్రీ 13:7; I పేతురు 1:23, ఎఫెస్సీ 6:17). ప్రభువు మనలను చీకటిలో విడిచిపెట్టకుండ ఆయన చిత్తాన్ని మనకు తెలియ జేయడం ఎంత అద్భుతం.

**2. మనము ఆయన చిత్తాన్ని సంపూర్ణముగా తెలుసుకోవాలి (అపోస్తలు 13:7).** అందువలన చదవడం, నేర్చుకోవడం అనేది మనమే ఎంచుకోవాలి. దేవుడు మనందరికీ తెలివైన మనస్సులు ఇచ్చినందువలన మనందరము చదివి, మరియు అధ్యయనం చేయుట ద్వారా దేవుని చిత్తము మనకు మనం తెలిసికొనగలుగుతాం.

**3. మనం మోస పరచబడకుండా చదువుకోవాలి :** (ఎఫెస్సీ 4:14; ఎఫెస్సీ 5:6; యాకోబు 1:212). క్రైస్తవ్యం పేరుతో చాలా బోధలు చెప్పబడు తున్నాయి. మనకు ఎలా తెలుస్తుంది అది సత్యమో కాదో అని? మనం వినిన దానిని దేవుని వాక్యముతో సరిపోల్చుకొనుట ద్వారా తెలిసికొనగలము. యోహాను ఇట్లు బోధించాడు “ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక, ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి” (I యోహాను 4:1). దేవుని వాక్యము పరిశోధించి తెలిసికొన్నట్లయితే మనము ఎవరి ద్వారా మోసపరచబడము.

4. ఇతరులకు దేవుని చిత్తము తెలియజేయుటకు మనము దేవుని వాక్యము చదివి నేర్చుకోవాలి. పౌలు ఇట్లు చెప్పెను "నిన్ను గూర్చియు నీ బోధను గూర్చియు జాగ్రత్త కలిగియుండుము, వీటిలో నిలకడగా ఉండుము; నీవీలాగు చేసి నిన్నును నీ బోధ వినువారిని రక్షించు కొందువు" (I తిమోతి 4:16).

ఆదిమ క్రైస్తవుల గురించి గ్రంథము ఈ విధంగా తెలియజేస్తుంది. "కాబట్టి చెదిరిపోయినవారు సువార్త వాక్యమును ప్రకటించుచు సంచారము చేసిరి (అపోస్తలు 8:4).

ఈ అధ్యాయంలో ముందుకు సాగుతూ II తిమోతి 2:15 చూస్తే పౌలు సత్యవాక్యమును సరిగా విభజించి చదవాలని చెబుతున్నాడు. ఇప్పుడు మన అధ్యయనాలలో అలా చేయడం నేర్చుకోవాలి. అది ఏమిటంటే బైబిలు గ్రంథము పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనగా విభజింపబడినదని మనము గ్రహించగలము. పాత నిబంధనలో పితృస్వామ్య చట్టం, మరియు మోషే ధర్మశాస్త్రం కలిగియున్నవని తెలిసికొనగలము, అవి ఇప్పుడు అమలులో లేవు మరియు క్రొత్త నిబంధన క్రీస్తు చట్టమును కలిగియున్నది. వేరొక రీతిగా చెప్పాలంటే పాత నిబంధన క్రీస్తు పుట్టుక ముందు మనుష్యులకు సూచించబడినది. మనము క్రీస్తు చట్టం క్రింద జీవించుచున్నాము (హెబ్రీ 9:16,17; హెబ్రీ 10:9).

ఇప్పుడొక ప్రశ్న ఎదురవుతుంది పాత నిబంధన గ్రంథము దేవుని

వాక్యమని నమ్ముచున్నామా అని? జవాబు ఖచ్చితంగా అవును. చట్టంగా ఇక పై మనమీద కాని వేరె వారిమీద గాని అది కట్టుబడి ఉండదు మరి ఎందుకు పాత నిబంధన చదవాలి? కొన్ని కారణాల వల్ల

1. సృష్టిని మరియు వాటిలో ఉన్న వాటి ప్రారంభమును తెలిసికొనుటకు.

2. మానవుని చరిత్ర మరియు దేవుడు అతనితో ఎలా వ్యవహరించాడో తెలుసుకొనుటకు.

3. ఎందుకంటే అది మనకు ఉదాహరణగా వ్రాయబడినదని పౌలు చెబుతున్నాడు (I కొరింథి 10:6). నిజానికి చాలా ఉదాహరణలు కలిగి ఉంటుంది.

4. అందులో చాలా సూత్రాలు ఉన్నాయి, అవి ఇచ్చినప్పుడు ఎంత సత్యమో ఈనాటికి అలానే ఉన్నాయి, కాని వాటికి ధర్మశాస్త్రంతో సంబంధము లేదు.

5. మనము ఒక మంచి చట్టము క్రింద జీవిస్తున్నామని మరియు గొప్ప నిరీక్షణ కలిగి ఉన్నామని మనం చూడవచ్చు (యోహాను 1:17).

ఇప్పుడు దేవుని వాక్యాన్ని మరింత ప్రభావవంతంగా అధ్యాయనం చేయడానికి మరియు వాక్యాన్ని సరిగా విభజించడానికి మనకు సహాయం చేయడానికి ఇక్కడ బైబిలు అధ్యయనం కోసం కొన్ని నియమాలు ఉన్నాయి.

1. వాక్యాన్ని పలుమార్లు చదువవలెను.
2. సందర్భాన్ని కూడా చదవాలి
3. ఉపన్యాసకుడు ఎవరో తెలుసుకోవాలి. స్పీకర్ ఎవరు?
4. ఎవరితో సంభాషిస్తున్నారు?
5. ఎప్పుడు మాట్లాడబడినది?
6. ఉపమాన అలంకారిక రీతిగా చెప్పబడినదా లేదా సాహిత్య భాషా?
7. ఆజ్ఞయై యున్నదా?
8. అది మన రక్షణకు సంబంధించినదా?

ఈ సాధనాలు మీ బైబిలు అధ్యయనంలో మీకు సహాయ పడవచ్చు. వివిధ అనువాదాలు, బైబిలు నిఘంటువు, బైబిలు కంకార్ డెన్సులు, వ్యాఖ్యానాలు మొదలైనవి. కాని అన్నిటికంటే ముఖ్యముగ ప్రార్థనతో బైబిలు అధ్యయనం చేయండి. చాలా మందికి బైబిల్ గురించి చాలా తెలుసుకాని అందులోని విషయాలు చాలా తక్కువ ఎరుగుదురు. మీరు మరియు నేను ప్రభువు మనలను చేయమని కోరినట్లు చేసినప్పుడు, మరియు మనము క్రైస్తవులుగా ఎదగడానికి మరియు అభివృద్ధి చెందడానికి సహాయపడే బైబిలు జ్ఞానాన్ని పొందుతాము. అందరూ ఇలా చేస్తే సంఘం మరింత పటిష్టంగా ఉంటుంది. మరియు మనలను రక్షించి ఏకం చేసేది దేవుని వాక్యం అని మన మత స్నేహితులను ఒప్పించగలము.

# 9. ప్రార్థన

**(Prayer)**

క్రొత్త నిబంధన ఆరాధన యొక్క మరో చర్య ఏమిటంటే ప్రార్థన. ఆదిమ క్రైస్తవులు ఆరాధించుటకు కూడుకొన్నప్పుడు వారు నిమగ్నమైన విషయాలలో ఇది ఒకటి. సంఘము స్థాపించబడిన వెంటనే "వీరు అపోస్తలుల బోధయందును సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" యని గ్రంథము తెలియజేయు చున్నది (అపోస్తలు 2:42). గమనించండి "ప్రార్థనచేయుట యందును", ఆరాధనలో ఈ భాగానికి ఇచ్చినటువంటి ప్రాధాన్యతను సూచిస్తుంది.

ప్రార్థన అనే పదానికి అర్థము మధ్యవర్తిత్వము, ధ్యానము, అభ్యర్థన లేదా దేవునితో మాటలాడుట. ఇది ఆరాధనలో భాగమే కాకుండా రోజువారి జీవితములో భాగమైయున్నది. పౌలు వ్రాస్తూ "ఆత్మవలన ప్రతి సమయము నందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి (ఎఫెసీ 6:18) అని చెప్పెను. మరల చెబుతూ "యెడతెగక ప్రార్థన చేయుడి" (I థెస్స 5:17). దీని అర్థం ఏమిటంటే ప్రతి ఒక్కరు ఎల్లప్పుడూ ప్రార్థన చేసే మనస్సును కలిగియుండాలి.

మనము దీనిని ముఖ్యమైన అంశంగా పరిగణించినప్పుడు మనం కొన్ని ప్రధాన అంశాలను చూద్దాము.

**1. ప్రార్థన అనేది క్రైస్తవులకు లేదా దేవుని బిడ్డలకు ప్రత్యేకించబడినది.**

దీని అర్థము క్రైస్తవులు కాని వారు ప్రార్థన చేయలేరు, చేయకూడదు అని కాదు, కాని ప్రార్థన అనేది క్రైస్తవునికి చెందినటువంటి ప్రత్యేక హక్కు మరియు ఆశీర్వాదము. మనము ఇట్లు చదువగలము "దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము. ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తము చొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును" (యోహాను 9:31). ఇప్పుడు ఒకరి ప్రార్థన వినడానికి ప్రభువు నియమించినటువంటి నియమాలను గమనిద్దాము. అతడు దేవుని ఆరాధించువాడు మరియు ఆయన చిత్త ప్రకారము చేయువాడునై యుండవలెను. ఎవరది? ఇంకెవరు క్రైస్తవుడే! అంతేకాకుండా ఒక పాపి దేని కొరకు ప్రార్థన చేస్తాడు? ప్రభువు తన పాపాలను క్షమించమని అతడు ప్రార్థన చేయలేడు ఎందుకంటే క్రీస్తు నమ్మి బాప్తీస్మము పొందువాడు రక్షింపబడును అని చెప్పెను (మార్కు 16:16). అతడు విశ్వాసము గురించి ప్రార్థన చేయలేడు ఎందుకంటే దానిని పొందుటకు మనకు లేఖనాలు ఇవ్వబడ్డాయి (యోహాను 20:30,31; రోమా 10:17). అతడు పాపిగా ఉండి వేరే దేని గురించి ప్రార్థించలేడు.

మనము క్రొత్త నిబంధన చదివితే ప్రార్థన గూర్చిన చాలా లేఖనాలను గమనిస్తే అవన్నీ క్రైస్తవుని కొరకు సూచింపబడ్డాయి. "యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు" (గలతీ 3:26,27). "ఆ ఆత్మ కలిగినవారమై మనము -

అబ్బా తండ్రి అని మొఱ్ఱపెట్టుచున్నాము" (రోమా 8:15). పాపి మరియు పరిశుద్ధునికి ప్రార్థన ద్వారా తండ్రి అందుబాటులో ఉంటే, మరి క్రైస్తవునికి పాపికన్నా ఏమి ప్రయోజనం ఉంటుంది? కాబట్టి క్రైస్తవునికి ప్రార్థన అనే ప్రత్యేకమైన ఆధిక్యత ఉందని మీరు ఖచ్చితంగా చూడగలరు మరియు ఇది క్రైస్తవునిగా ఉండటం ద్వారా వచ్చే ఆధ్యాత్మిక ఆశీర్వాదాలలో ఒకటి.

పాపి తన పాపాలను క్షమించమని ప్రార్థించడం ద్వారా క్రైస్తవునిగా మారడం అనేది ఈ దినాన విస్తృతంగా ఆచరిస్తున్నారు. ఏలయనగా ఇది మనుష్యుల కల్పించినటువంటి బోధయేగాని దేవుని వాక్యము దీనిని ధృవీకరించలేదు.

**2. మన ప్రార్థనలు యేసుక్రీస్తు ద్వారా దేవునికి మళ్లించబడతాయి:** దేవుడు మన తండ్రి మరియు మనకు అన్ని ఆశీర్వాదాలు దయచేయువాడు. సహాయం కొరకు మనమాయనను అడగడం అలాగే మనకు దయచేసిన ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలియజేయడం సరియైనది. అయితే పాపము దేవునికి మనకు అడ్డముగా వచ్చిన కారణమున మనము ఆయన యొద్దకు నేరుగా వెళ్ళలేము. మరోవైపు మనకొరకు మధ్యవర్తిత్వం వహించడానికి జీవితంలోని అతని హోదాతో సంబంధం లేకుండా మనం ఏ మనుష్యుని వైపైనా చూడాలి అని అర్థము కాదు. బదులుగా మన సయోధ్యకర్త, మధ్యవర్తి, ఉత్తరవాదియైన యేసుక్రీస్తు ద్వారానే మనము ఆయన కృపా సింహాసనము యొద్దకు చేరగలము. దేవుని మాట వినుడి "నా పిల్లలారా, మీరు పాపము

చేయకుండుటకై యీ సంగతులను వ్రాయుచున్నాను. ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. మన పాపములకు మాత్రమే కాదు, సర్వలోకమునకును శాంతికరమై యున్నాడు (I యోహాను 2:1,2). మరల "దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యమర్తియు ఒక్కడే, ఆయన క్రీస్తేసను నరుడు" (I తిమోతి 2:5). కాబట్టి పరలోకమందును భూమి మీదను సర్వాధికారము ఇయ్యబడిన యేసుక్రీస్తు నామమున ప్రార్థన చేయాలి (మత్తయి 28:18).

**3. మనము ఆత్మతో సత్యముతో ప్రార్థించవలెను :** మనము ముందు ముందు పాఠాలలో చూచినట్లయితే ప్రభువు ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను అని చెప్పెను. ప్రార్థన ఆరాధనలో ఒక భాగము, మరియు క్రైస్తవ జీవితంలో ఒక భాగం గనుక మన ప్రార్థనలు ఆత్మతోను సత్యముతోను చేయవలెను. పౌలు కొరింథీయులకు వ్రాస్తూ "నేను భాషతో ప్రార్థన చేసిన యెడల నా ఆత్మ ప్రార్థన చేయును గాని నా మనస్సు ఫలవంతముగా ఉండదు. కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతో పాడుదును" (I కొరింథి 14:14;15). మన ప్రార్థనలు అర్థవంతముగాను, మన మనస్సు మనం చెప్పేదానిపై ఉండాలి, మరియు వాటిలో వినయం, నిజాయితీ ఉండాలి అని దీని అర్థము. మన ప్రార్థనలు లేఖనాను సారముగా ఉండాలి. అంటే ప్రభువు

చిత్తానికి వ్యతిరేకమైనది ఏది అడుగకూడదు. క్రీస్తు ఒక సందర్భంలో, శిష్యులు అడిగిన మూర్ఖపు అభ్యర్థన గురించి మాట్లాడుతూ "మీరేమి అడుగుచున్నారో మీకు తెలియదు. నేను త్రాగబోవు గిన్నెలోనిది త్రాగ గలరా? అనెను (మత్తయి 20:22). మరల చెబుతూ "ప్రభువైన నీ దేవుని శోధింప వలదు" (మత్తయి 4:7).

ప్రభువు ప్రార్థన అని పిలువబడే దానిని మనము ఉపయోగించలేక పోవడానికి ఇది ఒక కారణం (మత్తయి 6:9-13). ఇంతకు మునుపు వచ్చిన రాజ్యం రావాలని ప్రార్థించడం ప్రభువు చిత్తానికి అనుగుణంగా ఉండదు (హెబ్రీ 12:28).

**4. మన ప్రార్థనలోని విషయాలు గ్రంథాలలో స్పష్టంగా పేర్కొనబడ్డాయి.**

మనము కృతజ్ఞతా పూర్వకమైన ప్రార్థనలు ప్రార్థించాలి. "దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థనా విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి" (ఫిలిప్పి 4:6). మనము అవసరమైన సమయములలో ప్రార్థించాలి (అపోస్త 12:5) "పేతురు చెరసాలలో ఉంచబడెను, సంఘమయితే అతని కొరకు అత్యాసక్తితో దేవునికి ప్రార్థన చేయుచుండెను. మన దేశనాయకుల కొరకు ప్రార్థించాలి. రోమా 13. మనము ఒకరికొకరు ప్రార్థించాలి "మీరు స్వస్థత పొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మనఃపూర్వక మైనదై బహు బలము గలదై యుండును" (యాకోబు 5:16).

మనము రోగుల కొరకు ప్రార్థించాలి. “మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపించవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను (యాకోబు 5:14,15). “విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును, ప్రభువు అతని లేపును, అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపణ నొందును”

మరియు మనం ప్రార్థించవలసిన వివిధ విషయాలు, వ్యక్తుల గురించి మాటలాడే అనేక వచనములు జాబితా చేసి కొనవచ్చును. అందులో మన సంఘము, మన కుటుంబాలు, పోగొట్టుకున్నా లేదా తప్పిపోయిన వారు గురించి మొదలైనవి.

**5. ప్రార్థన గూర్చిన కొన్ని హెచ్చరికలు లేఖనాలలో ఇవ్వబడ్డాయి.** క్రీస్తు ఇట్లు చెప్పుచున్నారు “మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేషధారులవలె ఉండవద్దు; మనుష్యులకు కనబడవలెనని సమాజ మందిరములలోను వీధుల మూలలలోను నిలిచి ప్రార్థన చేయుట వారికిష్టము; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవు ప్రార్థన చేయునప్పుడు, నీ గదిలోనికి వెళ్ళి తలుపువేసి, రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము. అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతి ఫలమిచ్చును. మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు, విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు. మీరు వారివలె ఉండకుడి. మీరు

మీ తండ్రిని అడుగక మునుపే మీకు అక్కరగా నున్నవేవో ఆయనకు తెలియును" (మత్తయి 6:5-8). మరల "మనుష్యుల అపరాధములు మీరు క్షమించినయెడల మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును" (మత్తయి 6:14,15).

ముగింపులో మనం రోజువారి జీవితంలో లేదా ఆరాధనలో ఒక భాగముగా పరిగణించిన ప్రార్థన అనేది చాలా పెద్ద అంశము. క్రైస్తవులుగా మనము ఆయనకు మొఱ్ఱ పెట్టుటకు ఆధిక్యత కలిగియున్నాము. అది మాత్రమే కాదు ప్రభువు దానిని ఆశిస్తున్నారు. క్రైస్తవులు యింటి వద్దే ఉండి కానుకలు ఇవ్వలేరు లేదా ప్రభురాత్రి భోజనములో పాలుపంచుకొనలేరు. సమాజముగా ఆరాధనకు కూడుకొనే క్రైస్తవులు ఇంటి వద్ద ప్రార్థన చేయుదురు. కాని ఎవరైతే ఆరాధనకు కూడుకొనరో వారు యింటి వద్ద కూడా ప్రార్థన చేయరు. వారు ప్రభువు మీద విశ్వాసం కలిగి ఉండడం నేర్చుకొనేంత వరకు వారు ప్రార్థన చేసినా ప్రయోజనం లేదు.

విశ్వాసంతో ప్రార్థన చేయుడి. అడగండి మరియు మీరు పొందుతారు. ప్రార్థన బలమైనది.

# 10. కీర్తనలు పాడుట

**(Singing)**

క్రైస్తవమతం గానం చేయు మతం. కీర్తించుట లేదా గానం చేయుట అనేది క్రొత్త నిబంధనలో పొందుపర్చబడినటువంటి ఇంకొక ఆరాధన చర్య.

ఈ సంక్షిప్త అధ్యయనంలో ఆరాధనలోని చాలా ముఖ్యమైన భాగాన్ని నిశితంగా పరిశీలిద్దాము.

ముందుగా, మనము ఈ అంశము గురించి మాట్లాడే అనేక లేఖనాలను గమనించుదాము.

**1. "అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్ళిరి" (మత్తయి 26:30).**

2. "అయితే మధ్యరాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి" (అపో 16:25).

3. "దేవుడు సత్యవంతుడని స్థాపించుటకును, అన్యజనులు ఆయన కనికరమును గూర్చి దేవుని మహిమ పరచుటకును క్రీస్తు సున్నతి గలవారికి పరిచారకుడాయెను. ఆహేతువు చేతను అన్యజనులలో నేను నిన్ను స్తుతింతును, నీ నామ సంకీర్తనము చేయుదును" (రోమా 15:9).

4. ... ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును (I కొరింథి 14:15).

5. ఒకని నొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి (ఎఫెసీ 5:19).

6. సంగీతములతోను కీర్తనలతోను ఆత్మ సంబంధమైన పద్యములతోను ఒకని కొకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి (కొలస్సీ 3:16).

7. నీ నామమును నా సహోదరులకు ప్రచురపరతును, సమాజము మధ్యను నీ కీర్తిని గానము చేతును అనెను (హెబ్రీ 2:12).

8. మీలో ఎవరికైనను శ్రమ సంభవించేనా? అతడు ప్రార్థన చేయవలెను, ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను (యాకోబు 5:13).

9. క్రొత్త పాట పాడుదురు (ప్రకటన 5:9).

10. వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు (ప్రకటన 14:3).

11. దేవుని దాసుడగు మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు (ప్రకటన 15:3). క్రొత్త నిబంధనలోని అన్నీ పేజీలలో ఈ వచనాలు మాత్రము కీర్తనలు పాడుట గురించి చెప్తున్నాయి. ఈ విషయంలో ప్రభువు ఏమి కోరుకొంటున్నారో స్పష్టంగా తెలుస్తుంది. దీనికి ఎక్కువ లేదా తక్కువైన యెడల ఆయన మాటకు అనుగుణంగా ఉండదు.

చాలామంది మతస్థులకు గానం సంగీతాన్ని సూచిస్తుంది మరియు సంగీతం వాయిద్య సంగీతాన్ని సూచిస్తుంది.

కాబట్టి చాలా మతస్థుల గుంపులు పాడే పాటకు వాయిద్య సంగీతాన్ని చేరుస్తూ ఉంటారు.

కాని మన ఆరాధన సేవలలో మనం పాడాలని క్రొత్త నిబంధన బోధిస్తున్నట్లు అందరూ అంగీకరించగలిగినప్పటికీ, వాయిద్య సంగీతాన్ని కూడా చేర్చాలని అందరూ అంగీకరించలేరు. బైబిల్ ఏమిచెబుతుంది? గానం మాత్రము చేయుట నేర్పిస్తుందా లేదా వాయిద్య సంగీతములు ఆరాధనలో ఉపయోగించాలని నేర్పిస్తుందా? వాయిద్య సంగీతం లేకుండా ఆరాధించడం సాధ్యమవుతుందా? రెండు చేయడానికి సాధ్యమవుతుందా? చూద్దాము.

ముందుగా మానవునికి రెండు రకములైన సంగీతముల గురించి తెలియును. స్వర సంబంధమైన సంగీతం, వాయిద్య సంగీతం.

స్వర సంగీతం మానవుని స్వర తంతువుల ద్వారా ఉత్పత్తి

అవుతుంది. కాబట్టి అది వ్యక్తి లోపలి నుండి వస్తుంది అది సజీవమైనది. అది దేవుని స్వంత సృష్టి నుండి వచ్చినది. అందువల్ల ప్రపంచంలోని అత్యంత అందమైన సంగీతం మానవ స్వరాల నుండి వచ్చె శబ్దముల కలయిక నుండి వస్తుంది అని చెప్పబడినది.

యాంత్రిక / వాయిద్య సంగీతం దీనికి పూర్తిగా వ్యతిరేకమైనది. అది యాంత్రికమైనది. వాయిద్యము మానవునిచే చేయబడినది. అది చల్లని, నిర్జీవమైన ఆత్మ మరియు హృదయంలేనిది. మరియు అది శబ్దాలు చేయడానికి ఏకైక కారణం ఏమిటంటే, ఎవరైనా దానిని కొట్టడం వలన దాని తీగలు లాగడం లేదా వాయిద్య రకాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది. ఇది మనుష్యునిచే కనిపెట్టబడినది. ఇది ప్రత్యామ్నాయం. ఇప్పుడు దేవుడు దేనిని కోరుకొంటారు? హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తూ "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడును స్తుతి యాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు, జిహ్వాఫలము అర్పించుదము (హెబ్రీ 13:5).

ప్రఖ్యాతిగాంచిన మత సంబంధమైన పెద్దలు ఆరాధనలో వాయిద్య సంగీతాన్ని సమర్థించలేదు కాని బైబిల్ బోధించిన విధముగా గానము చేసిరి. కొన్ని ప్రకటనలు గమనించుదాము.

**1. జాన్ వెస్లీ :** "నాకు వాయిద్యములు లేదా సంగీతం పట్ల అభ్యంతరము లేదు, మా ప్రార్థన మందిరాలలో సంగీత వాయిద్యాలు వినబడవు లేదా చూడబడవు". క్లార్క్స్ వ్యాఖ్యానం Vol. IV పేజీ 686.

**2. జాన్ కాల్విన్ :** దేవునికి స్తోత్రాలు అందించడంలో వాయిద్య సంగీతాలు ఉపయోగించడం సరియైనది కాదు. బాప్టిస్టులు యూదుల నుండి ఇదియు ఇంకా అనేక సంగతులను అరువు తెచ్చుకున్నారు. జాన్ కాల్విన్ వ్యాఖ్యానం. 33 కీర్తన.

**3. మార్టిన్ లూథర్ :** అతను దానిని "బయలు యొక్క చిహ్నాముగా పిలిచాడు" మెక్లింటిక్ మరియు స్ట్రాంగ్స్ ఎన్సైక్లోపీడియ మ్యూజిక్ Vol VI పేజీ 762.

**4. ఆడమ్ క్లార్క్ :** "సంగీతం నేను గౌరవించే మరియు ఆరాధించే శాస్త్రము". కాని దేవుని ఆలయములో వాయిద్య సంగీతమును నేను అసహ్యించుకొంటాను. ఇది సంగీత దుర్వినియోగం. మరియు ఇక్కడ నేను క్రైస్తవ మతం యొక్క అధికార ఆరాధనలో అటువంటి అవినీతికి వ్యతిరేకంగా నిరసనను నమోదు చేస్తున్నాను. క్లార్క్ వ్యాఖ్యానం Vol IV పేజీ 686.

చాలా మంది బైబిలు పండితులు వీరివలె ఆరాధనలో వాయిద్య సంగీతానికి వ్యతిరేకంగా మాట్లాడారు. కాని అది అంతా ఎక్కడ మొదలైంది? కేథలిక్ సంఘముతో మరియు కేథలిక్ సంఘం నుండి మత శాఖలుగా బయటికి వచ్చిన వారు యాంత్రిక సంగీతాన్ని వారితో తీసుకువచ్చారు.

మతశాఖలకు చెందినటువంటి ప్రజలు వాయిద్య సంగీతాన్ని ఈ విధంగా సమర్థించుకుంటారు.

**1. వారు దావీదు ఉపయోగించినట్లు చెప్తారు:**

సత్యమే కాని దావీదు ఒక చట్టం క్రింద జీవించాడు. మనము వేరొక చట్టం క్రింద జీవిస్తున్నామన్నది గుర్తు తెచ్చుకోవాలి. దావీదు చేసినందువలన మనము చేయకూడదు. అలా అయితే మనము సంవత్సరమున కొకసారి యెరూషలేమునకు వెళ్ళి జంతుబలి అర్పించాలి. వాయిద్య సంగీతం కొరకు దావీదు నొద్దకు వెళ్ళినవారు బహుశా ఇంకొన్ని ఇతర విషయాల కోసం మాత్రమే వెళ్తారు కాని అతని వద్ద నుండి అన్నీ తీసుకొని వస్తారని కాదు. ఇదిమనం గుర్తుంచుకోవాలి. కాని యోహాను 1:17, II కొరింథి 3:14; హెబ్రీ 10:9 మొదలైనవి చదువుడి.

**2. వాటిని కలిగి ఉండవద్దని చెప్పలేదని వారు చెప్పుదురు.** కాని ఆరాధనలో చాలా విషయాలు ఉండకూడదని చెప్పలేదు. అది ఏది కలిగి ఉండాలో చెబుతుంది. మరియు గానం చేయమని చెబుతుంది (ఎఫెస్సీ 5:19).

**3. ఏమీ తప్పులేదు అని వారు చెప్పుదురు.** గృహమునందు, వివాహాలయొద్ద, సంస్కృతిక కార్యక్రమాలకు వాయిద్య సంగీతము ఉపయోగించడం తప్పుకాదు కాని ఆరాధనకు వాయిద్య సంగీతం చేర్చకూడదు ఎందుకంటే ప్రభువు అట్లు చేయుటకు ఆజ్ఞాపింపలేదు (ప్రకటన 22:18,19).

**4. మన ఆరాధనకు సహాయం చేస్తుందని చెప్పుదురు.** మరియు

ప్రభువు ఎందుకు ఆజ్ఞాపించలేదు? నేను చెప్పునదేమనగా అది సహాయకరంగా కాకుండా దానిని ఉపయోగించడం వలన అది ఆరాధనలో ఒక భాగమైపోతుంది. ఇది లేఖనానుసారం కాదు.

**5. పరలోకమందు సంగీతము కలదు అని చెప్పుదురు.** లేఖనాలు పరలోకమందు వాయిద్య సంగీతములు ఉన్నవని బోధించవు. పరలోకమందు చాలా సంగతులు కలవు. అవన్ని మన ఆరాధనలో లేనివి.

**6. వారికిది నచ్చుతుందని చెప్పుదురు.** అయితే నాకు కేక్, డ్రింక్ ఇష్టము అందుకని నేను ఆరాధనలో సేవించవచ్చా? ప్రశ్న మనకి ఇష్టమా కాదా అని కాదు దేవుడు దానిని కోరుకుంటున్నాడా లేదా అని?

కాబట్టి మనము ప్రభువు దినమున కూడుకొన్నప్పుడు మనము పాడుట ద్వారా ప్రభువును స్తుతించాలి. అది ఆత్మతోను సత్యముతోను జరగాలి. కాబట్టి మనము అర్థవంతముగా పూర్తి నిజాయితీగా పాడాలి. లేఖనాల అనుసారంగా మనము కూడా పాడాలి, అంటే మన స్వరములెత్తి పాడాలి. అంతేకాదు మనం పాడే పాటలు ఆత్మీయంగా లేఖనానుసారంగా ఉండాలి.

బైబిలు సమాజముగా పాడుట బోధిస్తుంది. అంటే మనందరి స్వరాల కలయికతో కీర్తనలు, స్తుతి గీతములు ఆత్మీయ పాటలు పాడాలి. ఈ కీర్తనల ద్వారా దేవుని కీర్తిస్తాము, ఒకరికొకరు బోధించు కుంటాము,

నవరించుకుంటాము మరియు దేవుని యెడల విశ్వాసము కలిగియుండుటకు ఒకరినొకరు ప్రోత్సాహించుకుంటాము. యాంత్రిక వాయిద్యాల ధ్వనులు మరియు ఆటంకాలు లేకుండా అటువంటి పాటలు పాడడం ఎంత అద్భుతం, మన ఆత్మల యొక్క భక్తితో, శాంతితో పరలోకపు దేవుడిని స్తుతిస్తూ మన స్వరాలను ఎత్తడం ఎంత అద్భుతం? ఇంతకంటే ఏమి సరిపోతుంది? ఇంతకంటే స్ఫూర్తిదాయకమైనది ఏది? దేవుడు కోరుకునేది ఇదే.

# 11. ప్రభురాత్రి భోజనం

**(The Lord's Supper)**

ఆరాధనలో మరో ప్రాముఖ్యమైన అంశము ప్రభురాత్రి భోజనము. మానవుడు మరుపు గలవాడు అని క్రీస్తు ఎరుగును. అందువలన, అతను గుర్తుంచుకోవడానికి సహాయపడే దానిని వెనుక ఏదో వదిలివేయాలని అనుకున్నాడు. ఈ స్మారక చిహ్నాన్ని ప్రభురాత్రి భోజనం అని పిలుస్తారు.

ముందుకు వెళ్లకముందు, అది ఎలా స్థాపించబడిందో చూద్దాము. మత్తయి 26:26-28 చూస్తే "వారు భోజనము చేయుచుండగా యేసు ఒక రొట్టె పట్టుకొని, దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యులకిచ్చి మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకుని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి వారికిచ్చి - దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము "అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము". దయచేసి ఇది ఎంత సులువుగా ఉందో గమనించుడి. రొట్టె ఆయన శరీరానికి సాదృశ్యమని అందువలన ఆయన శరీరం యొక్క జ్ఞాపకార్థముగా అందులో పాలుపంచుకోవాలని క్రీస్తు సూచించారు. అటు తరువాత ఆయన గిన్నె పట్టుకొని ఇది నా రక్తానికి సాదృశ్యమైనది అందువలన దీనిని త్రాగుడని చెప్పెను. మరోమాటలో చెప్పాలంటే, క్రీస్తు తన శిష్యులకోసం చేసిన త్యాగాన్ని మరిచిపోవాలని కోరుకోలేదు అందు

వలన ప్రతిప్రభువు దినాన క్రీస్తు శరీరం మరియు రక్తాన్ని స్మరించుకుంటూ రొట్టె మరియు గిన్నెలోని ద్రాక్షారసములో పాలుపంచుకోవడం ద్వారా అది వారి మనస్సులతో ఎప్పుడూ తాజాగా ఉంటుంది. I కొరింథి 11-20-29 పౌలు కొరింథి సహోదరులకు వ్రాస్తూ "మీరందరు కూడి వచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనము చేయుట సాధ్యము కాదు. ఏలయనగా మీరు ఈ భోజనము చేయునప్పుడు ఒకనికంటే ఒకడు ముందుగా తన మట్టుకు తాను భోజనము చేయుచున్నాడు. ఇందువలన ఒకడు ఆకలి గొనును మరియొకడు మత్తుడవును. ఇదేమి? అన్నపానములు పుచ్చుకొనుటకు మీకు ఇండ్లు లేవా? దేవుని సంఘమును తిరస్కరించి పేదలను సిగ్గుపరచుదురా? మీతో ఏమి చెప్పుదును? దీనిని గూర్చి మిమ్మును మెచ్చుదునా? మెచ్చను. నేను మీకు అప్పగించిన దానిని ప్రభువువలన పొందితిని. ప్రభువైన యేసు తాను అప్పగించబడిన రాత్రి యొక రొట్టెను ఎత్తికొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి దానిని విరిచి - యిది మీ కొరకైన నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని - యీ పాత్ర నా రక్తము వలననైన క్రొత్త నిబంధన. మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించుదురు. కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో లేక ఆయన పాత్రలోనిది

త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను; అలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు".

ప్రారంభంలో చూస్తే పౌలు కొరింథీయులను ప్రభువు నిర్దేశించిన పద్ధతిలో పాలుపంచుకోవడం లేదని మందలించారు. వారు ప్రభువు నిర్దేశించిన పద్ధతిలో పాలుపంచుకొనకుండా వారు దానిని విందుగా మార్చారు. అక్కడ వారు విందుగా తినేవారు మరియు త్రాగడానికి త్రాగుతున్నారు. దీని కొరకు ఉద్దేశించబడినది కాదు. కాని దానియొక్క నిజమైన ఉద్దేశ్యము పాలుపంచుకొనే పద్ధతి పౌలు చూపించడానికి ప్రయత్నము చేస్తున్నాడు, పౌలు దీనిని ప్రభువు దగ్గర నుండి తెలిసికొనట్లు చెబుతూ కొన్ని విషయాలను తెలియపరచాడు.

1. ఆయన అప్పగింపబడినటువంటి రాత్రి దీనిని ప్రభువు స్థాపించెను.
2. విరువబడినటువంటి రొట్టె ఆయన నలుగగొట్ట బడిన శరీరానికి సాదృశ్యమని సూచిస్తున్నారు.
3. అలాగే ఆయన పాత్ర ఎత్తికొని, ఆయన చిందించిన రక్తమును జ్ఞాపకము చేసికొనుటకు ఏరీతిగా పాలుపంచుకోవాలో చూపించెను.

4. ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించు నిమిత్తము దీనిలో పాలుపంచుకోవాలి.

5. ఎవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టె తినునో లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు, రక్తమును గూర్చియు అపరాధియగును.

6. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొని దానిలో పాలుపంచుకొనవలెను.

7. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు.

ఇవి కొన్ని పౌలు తెలియపరచినటువంటి ప్రాముఖ్యమైన అంశములు. మనము దీనిని చక్కగా జాగ్రత్తగా అధ్యయనం చేయుదము.

1. ఒకపాత్రను మాత్రమే ఉపయోగించమని ప్రభువు బోధించుటలేదు. ప్రభు రాత్రి భోజనములో ఒక్కపాత్రను మాత్రమే ఉపయోగించాలని కొన్ని మతశాఖ సమూహపు ప్రజలు తీర్మానించారు. కాబట్టి ఆ సమూహము అంతా ఒకే పాత్ర నుండి త్రాగుతున్నారు. అయితే ప్రభువు పాత్రలో ఉన్నదానిని గురించి చెబుతున్నాడు కాని పాత్రను గురించి కాదు. అది ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అయినా మీరు క్రీస్తు రక్తాన్ని స్మరించుకుంటూ దానిలో పాలుపుచ్చుకొనునంత కాలము ఏ తేడా లేదు.

ఒకసారి ఒక వ్యక్తి ఒక్క పాత్ర మాత్రమే అని నమ్మే సంఘానికి వెళ్లాడు. ఆ పాత్ర అతనికి అందించినప్పుడు అతడు దానిలో ఉన్నా ద్రాక్షారసాన్ని అంతా త్రాగేసాడు! అప్పుడు అంతా త్రాగినందుకు మిగిలిన వారికి లేదని వారు అభ్యంతరము చెప్పారు.

అతడు "మీరంత త్రాగండి" అని ప్రభువు చెప్పెను అని వారికి గుర్తు చేసెను.

ఇది ఒకే పాత్ర వంటి సాధారణ విషయంపై ప్రజలను ఎలా తప్పుదోవ పట్టించవచ్చో వివరిస్తుంది.

ఒకే పాత్ర ఉపయోగించడం లేఖన విరుద్ధం కానప్పటికీ ఆరోగ్య ప్రయోజనాల కోసం, మరియు ఇతర కారణాల నిమిత్తము వ్యక్తిగత పాత్రలు ఉపయోగించడం మంచిది.

2. ప్రభురాత్రి భోజనంలో ఆయన శరీరాన్ని ఆయన రక్తాన్ని జ్ఞాపకం చేసుకోవడమే కాకుండా ప్రభువు రెండవ రాకడను విశ్వసించే ప్రజలందరికీ ఇది ఒక గుర్తు. లేకపోతే ఎవరు ఇందులో పాలుపంచుకొనరు.

3. ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకొనే సమయంలో ప్రతి ఒక్కరు తన జీవితంలోని గతవారం లేదా చివరి కొన్ని వారాలలో తన హాజరు విశ్వాసపాత్రంగా ఉండనట్లయితే తద్వారా తన ఆధ్యాత్మిక స్థితి ఎలా ఉందో తెలుసుకోవడానికి తనను తాను పరీక్షించుకొనే అవకాశం ఉంటుంది. అతడు ప్రభువు పట్ల విశ్వాసం కలిగి ఉన్నట్లయితే

సహజముగానే అతడు వెళ్ళి ప్రభురాత్రి భోజనంలో పాలుపంచు కొనవచ్చును. అయితే అతడు తన జీవితములో పాపము కనుగొన్నట్లయితే ముందుగా పశ్చాత్తాపం చెంది మరియు కొన్ని అవసరమైన దిద్దుబాట్లు చేసికొన్నట్లయితే అతడు ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకొనవచ్చును. లేని యెడల పుచ్చుకొనకూడదు.

4. ఎవడైనను తనను తాను పరీక్షించుకొనకుండా అయోగ్యముగా ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకొన్నట్లయితే, అతడు రక్షింపబడ కుండా శిక్షావిధి కలుగుటకే తినిత్రాగుచున్నాడు - వాస్తవానికి మనమందరము పాపము చేసినవారము. అందుకు మనందరము అనర్హులమే అయితే మనము పరిపూర్ణులము కాదని ప్రభువు ఎరుగును. అందువలన మనవంతు కృషి చేసి చేయగలిగినంత మంచి చేసిన యెడల మనము ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకోవడానికి ప్రోత్సాహం పొందుతాము. కాని ఒక వ్యక్తి ఉద్దేశపూర్వకముగా, నిర్లక్ష్యంగా అశ్రద్ధగా పాపము చేసినట్లయితే అతడు ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకోవడానికి సిద్ధపడకూడదు. దానిలో పాలుపంచుకోవడం వలన అతడు ఇంకా నష్టపోడు కాని అతడు ఇతరుల యెదుట నీతిమంతునిగా ఏమారుస్తున్నాడు. అయితే ప్రభువుకి తెలియును, మరియు అతడు అతని జీవితాన్ని సరిచేసుకొని ఆత్మీయంగా మరియు లేఖానానుసారంగా మార గలిగితే అతడు పాలుపంచు కొనవచ్చును.

5. ప్రభురాత్రి భోజనములో పౌలుపంచుకొనడానికి మనము

కొంతమందినే ఆహ్వానించకూడదు. లేఖనాలు తమను తాము పరీక్షించుకొని దీనిలో పాలుపంచుకోవలెను అని చెబుతున్నాయి. ఎవరైనా సంఘ సభ్యుడు కాకుండా పాలుపంచుకొన్నట్లయితే మీరు స్పందించకుడి, అతడు సత్యము తెలుసుకున్నప్పుడు దేవునికి విధేయత చూపుతాడు. మనము అతనిని పాలుపంచుకొనకుండ నిరాకరించిన యెడల అతడు ఎప్పటికి దేవునికి విధేయత చూపించలేడు.

ముగింపులో, అపోస్తలు 20:7లో మనము చదువగలము, అక్కడ ఆదిమ క్రైస్తవులు రొట్టె విరుచుటలో పాల్గొనడానికి వారంలోని మొదటి రోజున కలుసుకొన్నారు. అందువలన మనము కూడా అటువలె చేయాలి. కాని వారంలో ఏ దినము? ప్రతివారంలో మొదటి దినము. మీకు లేదా నాకు వారంలోని మొదటి రోజున ప్రభువు దినముగా నిర్ణయించి ప్రభురాత్రి భోజనంలో పాల్గొనుటకు అధికారం ఎవరు ఇచ్చారు. ఎవ్వరూ ఇవ్వలేదు కాబట్టి దేవుడు విడిచిపెట్టినట్లు మనము విడిచిపెట్టి వారంలోని మొదటి దినమున సమాజముగా కూడుకొని ఆరాధించి ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకొందము.

# 12. కానుకలు ఇచ్చుట

**(Giving)**

చివరగా క్రొత్త నిబంధన ఆరాధనలోని ఆఖరి చర్య "ఇచ్చుట"కు వచ్చియున్నాము. బైబిలు మనకి బోధించేది ఏమైనా ఉంది అంటే అది ఇదే. అయితే చాలామంది ఈ అంశం పట్ల అశ్రద్ధ చూపిస్తుంటారు. అందువలన లేఖనములు ఏమి బోధిస్తున్నాయో చూద్దాము. మనము కొన్ని ముఖ్యమైన వాక్యములు చూచుట ద్వారా దీనిని ప్రారంభిద్దాము, "పరిశుద్ధుల కొరకైన చందా విషయమైతే నేను గలతీయ సంఘములకు నియమించిన ప్రకారము మీరును చేయుడి. నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండా ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (I కొరింథి 16:1,2).

మనము ముందుకు వెళ్లకముందు, మనము ఈ వాక్యములను విశ్లేషించుట ద్వారా కొన్ని విషయాలను తెలుసుకుందాము.

**1. వారంలోని మొదటి దినమున ఇచ్చుట జరుగవలెను.** క్రైస్తవులు ఆరాధనకు కూడుకొను దినము కాబట్టి ఆ సమయమే కానుకలు ఇచ్చుటకు నిర్దేశించబడినది. మరి యితర రోజుల సంగతి ఏమిటి? ఆ దినముల గురించి ఏమియు చెప్పబడలేదు. ఈ ఆజ్ఞకు సంబంధించినంత వరకు వారంలోని మొదటి దినమునే నిర్దేశించ బడినది. పలు మతశాఖ సమూహములు కూడుకున్న ప్రతిసారి చందా

పట్టుదురు, కొన్ని సమయాల్లో ప్రతి రోజు కూడుకున్నా సరే. లేఖానుసారంగా ఈ చర్యకు సంబంధించినంత వరకు నిర్దేశించబడిన సమయములోనే సంఘ సభ్యులు కానుకలు ఇవ్వాలి. క్రీస్తు సంఘము వారంలో మొదటి దినమున కూడుకుంటారు మరియు ఆదినమునే సంఘ సభ్యులు కానుకలు ఇచ్చెదరు.

**2. క్రైస్తవులు అందరూ ఇవ్వాలని ఆశిస్తున్నారు.** వాస్తవానికి ఇది వారి ముందు వారమందు వర్ధిల్లిన కొలది ఇవ్వబడుతుంది. ప్రభువు వారు సంపాదించకపోయిన యెడల ఇవ్వాలని కోరడు. అయితే వారు సంపాదించ గలిగితే ఇవ్వాలని కోరుకొంటున్నాడు మరియు అలా చేయకపోయిన యెడల పాపముగా పరిగణించబడుతుంది.

**3. వారు తమ వద్ద నిలువచేసికొనిన ప్రకారం ఇవ్వాలి.** ఆ సమయములో వారు కూరగాయలు, జంతువులు లేదా ఏమైతే వారు కలిగి ఉండేవారో వాటిని ఇవ్వాలి అని అర్థము. అది డబ్బు అని కూడా అర్థం కావచ్చు. ఈ రోజు మనం సాధారణంగా డబ్బును ఇస్తాము. ఎందుకంటే చాలా మంది ప్రజలు తమ వద్ద ఉన్న వాటిలో ఎక్కువ భాగాన్ని నగదుగా మార్చుకుంటారు లేదా ప్రతివారం ఆర్థికంగా సంపాదించుటకు ప్రయత్నము చేస్తారు. అయితే డబ్బు లేదా వివిధ వస్తువులపరంగా చందా ఇచ్చుట ప్రజల పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.

**4. వారు వర్ధిల్లిన కొలది చందా ఇవ్వాలి.** అంటే వారి సంపాదన ప్రకారం ఇవ్వాలి. కాని ఎంత ఇవ్వాలి? అది వారి ఇష్టము మరియు అది నేటికి నిజము.

క్రొత్త నిబంధన దశమ భాగము గురించి పిసినితనముగా ఇచ్చుట గురించి బోధించదు. మనము యూదులకంటే మెరుగైన చట్టం క్రింద జీవిస్తున్నాము గనుక మనము పదియవ వంతు కంటే ఎక్కువ ఇవ్వాలి. మనము మంచి చట్టం, మంచి వాగ్ధానాలు మరియు గొప్ప నిరీక్షణ కలిగి ఉంటే ఎందుకు ఎక్కువ ఇవ్వకూడదు? నేను ఆసియా ఖండంలో గమనించినంతవరకు అందరూ ఇవ్వాలని కోరుకుంటారు కాని చాలా తక్కువ మొత్తం ఇస్తారు. కొన్ని సందర్భాలలో ఇది ఒక వ్యక్తి ఇవ్వగలిగినంత ఉండవచ్చుకాని వారు ఇచ్చేదానికంటే ఎక్కువ కూడా ఇచ్చే అవకాశముంది. నేను ఇంకా గమనించినంత వరకు ఆసియా ప్రజలు సినిమాకు పొగాకు మరియు ఇతర సంగతులకు డబ్బులు వెచ్చిస్తారు. ఈ ప్రజలు ప్రపంచానికి చెందినటువంటివారు, కాని ఈ విషయాలకు వారియొద్ద డబ్బులు ఉంటే, మరి మీ దగ్గర ఉన్న ధనముతో ఏమి చేయుదరు? మీరు కూడా అలాంటి వాటిపై లేదా ఇతర సంగతులపై ఉపయోగించవచ్చు. ఇక్కడ కూడా మనం ఇచ్చేదానికంటే మరి ఎక్కువగా ఇచ్చే అవకాశము ఉన్నది. మనము వర్ధిల్లిన కొలది ఇవ్వాలని ప్రభువు చెప్పెను. మీరు ఎంత అభివృద్ధి చెందారో మీకు తెలుసు మరియు మీరు ఎంత ఇవ్వగలరో మీకు తెలుసు.

కాని అన్ని సందర్భాలలో ఇది నాణాలకు బదులు కాగితం డబ్బును ఇచ్చేపరంగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో మీరు అనుకున్న దానికంటే ఎక్కువ కాగితపు డబ్బును ఇవ్వగలరు. వాస్తవానికి మీరు ఏమి ఇవ్వాలో నేను మీకు చెప్పలేను మరియు మీరు నాకు చెప్పలేరు. కాని మనము ఇవ్వవలసిన వారమని దేవునికి తెలుసు. కాబట్టి మనము

ఎక్కువ ఇవ్వడం ప్రారంభించాల్సిన సమయము వచ్చింది. మీరు దీనికి అంగీకరిస్తారా?

**5. ఆయన రాకడ సమయములో ఏవిధమైన సమావేశాలు ఉండకుండునట్లు ఇవ్వవలెను.** మరోమాటలో చెప్పాలంటే, మనము ఆయన ప్రబోధాన్ని అనుసరిస్తే ఆయన వచ్చినప్పుడు ఆయన సమస్తాన్ని చూచుకొంటారు. నేటికి అదే నిజం. ప్రభువు ఉద్దేశించిన విధంగా మనము ఇచ్చుట వలన ప్రభువు పనిని కొనసాగించే నిధులు మనకు లభిస్తాయి. ఇప్పుడున్న మతపరమైన ప్రపంచములో చాలా సంఘాలు ఈ బోధను అనుసరించవు. అందువలన వారు నిరంతరం డబ్బుకోసం వేడుకొంటున్నారు. తాము ఇవ్వడానికి బదులుగా, వారు సహాయం కోసం యాచించడానికి ప్రపంచంలోకి వెళతారు. వారిలో కొందరు పత్రికలు లేదా పుస్తకాలను విక్రయిస్తారు. కొంతమందికి కొన్ని రకాల బజార్లు ఉంటాయి. వారిలో కొంతమంది వినోదాన్ని ఇస్తారు. అయితే సంఘ అవసరతల కొరకు ప్రజలు ఇవ్వాలని ప్రభువు ఆజ్ఞాపించారు. ఇచ్చుట గురించి ఇంకో సందర్భంలోని వాక్యము గమనిద్దాము. "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను. దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును (II కొరింథి 9:6,7). ఇప్పుడు క్రింది అంశాలను గమనిద్దాము.

1. మనం విత్తిన విధానాన్ని బట్టి పంటకోస్తాము అని చెప్పెను. కొంచెం విత్తితే కొంచమే పండిస్తాము. ఇప్పుడు వ్యవసాయంలో, వ్యాపారంలో మరియు అన్ని రంగాలలో ఇది నిజం, ఇది ప్రభువు యొక్క పనిలో కూడా వాస్తవము. మనం దానిలో ఎంత ఎక్కువగా ఉంచితే అంత ఎక్కువగా మనం దాని నుండి పొందుతాము. చాలామంది ప్రజలు దాని నుండి ఏమి పొందరు కారణం వారు దానిలో ఏమి పెట్టరు. మనం సంఘమునకు ఏమి ఇవ్వకుండా దానిలో నుండి తీసుకుంటూ ఉండకూడదు. మనం ఎంత ఎక్కువ ఇవ్వగలిగితే అంత ఎక్కువ పొందుతాము అని మనం ఆయన మాటను విశ్వసించిన యెడల మనము ఇది వాస్తవమని కనుగొంటాము.

2. ప్రతి ఒక్కరు వారి హృదయములలో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను అని చెప్పెను. మనం ఆరాధనకు రాకమునుపు మనం ఎంత ఇవ్వాలనుకుంటున్నామో దానిని హృదయమందు నిశ్చయించుకోవాలి. ఆరాధనకు వచ్చేముందు మనం ఎంత ఇవ్వబోతున్నామో అప్పటికీ మన మనసులో ఉండాలి. ఇవ్వడానికి సమయం వచ్చేంత వరకు వేచి ఉండకండి, ఆపై తడబడుతూ ఎంతో కొంత చందా పళ్లెంలో వేయడానికి ప్రయత్నించకండి. మీరు ఏమి ఇవ్వబోతున్నారో, ఎంత ఇవ్వగలరో తెలుసుకొని ఇవ్వండి.

3. ఒకడు సణుగుకొనకుండా ఇవ్వవలెను అని చెప్పెను. అంటే మనము బలవంతముగా ఇవ్వకూడదు. మీరు ఇచ్చినప్పుడు, మీరు ఇవ్వాలి అని అనుకోలేనప్పుడు, మరియు వేరే దాని పని నిమిత్తము

ఉంచడానికి ఇష్టపడితే మీకు సంబంధించినంత వరకు అలాగే ప్రభువుకు సంబంధించినంతవరకూ మీ కానుక ఫలవంతముగా ఉండదు.

4. ఇవ్వవలసిన అవసరం ఉందని భావించినందున ఇవ్వకూడదని చెప్పెను. మీరు ఇవ్వాలి అని మీరు భావించే పరిస్థితిని ప్రభువు బలవంతముగా కల్పించరు.

5. కాని దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును అని చెప్పెను. ఆయన మనలను సంతోషముగా ఇవ్వాలని కోరుతున్నారు. ఎందుకంటే మీరు అలా కోరుకొంటున్నారు. మరియు అలా చేయడం మీకు సంతోషకరమైయున్నది గనుక. ఈ రకముగా మనము ఎల్లప్పుడు ఇచ్చేవారముగా ఉండాలి.

ముగింపులో ప్రభువు స్వయంగా ఇలా చెప్పారని గుర్తుంచుకోవాలి "పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యము" (అపోస్తలు 20:35). మనలో చాలామంది దీనిని చదివి త్రిప్పి వేసిరని నేను భయపడుతున్నాను. "ఇచ్చుటకంటే పుచ్చుకొనుట ధన్యము" ఎందుకంటే మనలో చాలామంది అత్యాశపరులు, జిత్తులమారి, స్వార్ధపరులు. అందువలన దేవునికి చెందినటువంటిది మనము దోచుకొంటాము. ఆయనకు చెందినది మనము నిజాయితీగా ఇచ్చులాగున దేవుడు మనలను మేలుకొలపాలి. మనం లేఖనాల ప్రకారం ఇచ్చుట నేర్చుకొనకపోతే మనము ఎప్పటికి మనము ఉండవలసిన క్రైస్తవులుగా ఉండలేము.

# 13. సమాజముగా కూడుకొనుట

**(Attending the Assemblies)**

ఒక బాధాకరమైన పొరపాటు క్రైస్తవుడు చేసేది ఏమిటంటే సంఘ సమావేశాలు కూడుకొనుట మానివేయడం. ఆరాధన కోసం ఇతర సహోదరులను కలిసేంతగా ప్రభువును గౌరవించనట్లయితే అతడు ప్రభువునకు విశ్వాసపాత్రునిగా ఉండాలని ఎలా ఆశిస్తాడు?

విషయం ఏమిటంటే, అతడు అలాంటి పరిస్థితులలో విశ్వాసపాత్రునిగా ఉండలేడు.

చాలామంది మతశాఖల ప్రజలు సంవత్సరానికి రెండు ఆరాధన సేవలకు మాత్రమే హాజరవుతారు. అవి ఏమిటంటే క్రిస్మస్ మరియు ఈష్టరు. ఇది అంతా ప్రభువునకు ఇష్టమైన సంగతులుగా భావించే చాలామంది ప్రజలు తమ్మును తాము మోసపరచుకొనుచున్నారు. ప్రభువు ఎవరని వాళ్లు అనుకొంటున్నారు? కుటుంబానికి పరిమితమవుతూ సంఘ సభ్యులు ఆరాధనకు చాలా అరుదుగా హాజరవుతారు. వారు ఒకదాని తరువాత ఒక సాకు చెబుతారు. వారికి కలిగినటువంటి పనిలేదా దూరము వారిని ఆరాధనకు రాకుండా చేస్తుంది. ఇది, లేకపోతే అది లేదా మరొకటి. కాని ప్రశ్న ఏమిటంటే ప్రభువు ఈ సాకులను అంగీకరిస్తాడా? ఇక్కడ వ్యక్తులు క్రైస్తవులుగా చెప్పుకుంటారుకాని వీరు ఎప్పుడూ ఆరాధనకు హాజరుకారు. మరోవైపు వీరు ఏమి చేయాలనుకొంటున్నారో చేస్తూఉంటారు. ఉదాహరణకి వారు

దూరంతో సంబంధం లేకుండా వారి రోజు వారి పనులకు వెళ్లవచ్చు. కూడుకొనుటకు హాజరు కావడానికి విఫలమైన కొంతమంది ఈ వ్యాఖ్యతో వస్తారు "మేము మా ఇంటి వద్ద ప్రార్థనలు చేసుకుంటాము అని". ప్రభువు అంతే కోరుకొంటున్నాడు అంటే బాగానే ఉంటుంది. అయితే ఆయన ఖచ్చితంగా వారంలో మొదటి దినమున కూడుకొనమని పేర్కొన్నారు. అలాచేయడం ద్వారా వారు ప్రార్థన చేయడం మాత్రమే కాదు, బైబిల్ చదవడం, పాడడం, ప్రభురాత్రి భోజనంలో పాల్గొనడం మరియు ఇవ్వడం వంటి ఆరాధన చర్యలలో పాలుపంచుకొనెదరు. ఇప్పుడు ఇంటివద్ద ఆరాధించే వారు ఎవరికి తమ కానుకలు ఇస్తారు? ప్రభురాత్రి భోజనం సంగతి ఏమిటి? ఈ వ్యక్తులకి దేవుని ఆరాధించుటలో ప్రార్థన తప్ప మరేమి లభించదని నేను ఖచ్చితంగా అనుకొంటున్నాను. దేవుడిని ప్రార్థించడం కాకుండా ఆరాధించడంలో జరిగే అన్ని చర్యల ప్రాముఖ్యత వారికి బోధించాల్సిన అవసరం ఉంది.

కొన్ని సమయములలో ఆరాధనకు హాజరుకావడం అసాధ్యం చేసే విషయాలు ఉంటాయి. ఉదాహరణకు అనారోగ్యం, లేదా ఇతర కారణాలు ఈ సందర్భాలలో ఒకరు హాజరు కానందుకు ఒక సాకును అందించాల్సిన అవసరం లేదు కాని అతనికి ఒక కారణం ఉంది. ఇంకా ప్రభువు హాజరు కాకపోవడానికి సరైన కారణం అంగీకరిస్తారేమో కాని సాకును కాదు.

సమాజముగా కూడుకొనుట గురించి వాక్యము ఏమి చెబుతుందో చూద్దాము. హెబ్రీ గ్రంథకర్త ఇలా అంటున్నాడు "వాగ్దానము చేసినవాడు

నమ్మదగిన వాడు గనుక మన నిరీక్షణ విషయమై మన మొప్పుకొనినది నిశ్చలముగా పట్టుకొందము. కొందరు మానుకొను చున్నట్లుగా, సమాజముగా కూడుట మానక, ఒకని నొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా అలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము. మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపము చేసినయెడల పాపములకు బలి యికను ఉండదు గాని, న్యాయపు తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు, విరోధులను దహింప బోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును" (హెబ్రీ 10:23-27).

ఇందులోని ముఖ్యాంశాలను తెలుసుకుందాము.

1. మనతో వ్యవహరించడంలో విశ్వాసపాత్రునిగా ఉండే వ్యక్తితో మన వ్యవహారం అట్లే ఉండాలి.

2. మనం ఒకరితో ఒకరు వ్యవహరించడంలో ఎల్లప్పుడు మంచి పనులు కలిగి యుండాలి.

3. మనము ఒకరికొకరు కూడుకొనుట విడిచిపెట్టకూడదు; కొందరు ఆ కాలములో మరికొందరు నేడు సమావేశములను విడిచిపెట్టుదురు. అయితే ఇది ప్రభువు చిత్తము కాదు.

4. సమాజముగా కూడుకొనుటకు ఒకరినొకరం హెచ్చరించు కొనుచు ప్రభువు దినము సమీపించుట చూచిన కొలది ఒకరి నొకరం

పురికొల్పవలెను. దీనికోసం మనలను మనము సిద్ధము చేసుకోవాలి. దీన్ని చేయడానికి మనకు వారం మొత్తం ఉన్నది. ప్రతి వారం కూడా!

5. సత్యం తెలుసుకొన్న తరువాత ఉద్దేశపూర్వకముగా పాపం చేస్తే మనకొరకు ఏ త్యాగము ఉండదు మరియు మనము తీర్పునకు శాపానికి ఎదురుచూడాలి. అంటే మనము ఉద్దేశపూర్వకముగా సమావేశాలకు హాజరుకాకుండా మరియు మనకు తెలిసి చేయవలసిన పనులు చేయడంలో విఫలమైతే ఆయనను నిరాకరించిన మనలను ఆయన ఎట్లు రక్షింపగలడు. కాబట్టి మనము ఇలాగ జీవించడం కొనసాగించినట్లయితే మన రక్షణను కోల్పోతాము.

ప్రభువు మన సంఘం యొక్క సమావేశాలకు హాజరు కావాలని ఆశిస్తున్నాడని తెలియజేయడానికి చెప్పబడినవి. ఇది చేయుటకు విఫలమైతే ప్రమాదకరమే. సమావేశాలకు హాజరు కావాలని ఆశిస్తున్నాడని తెలియజేయుటకు విఫలమైతే ప్రమాదకరమే. సమావేశాలకు ఎందుకు హాజరు కావాలి? ఆయన మనలను ఎందుకు అలా చేయమని అడిగారు? దీనికి చాలా కారణాలు ఉన్నాయి, వాటిలో కొన్నింటిని మనం గమనించవచ్చు.

1. ఎందుకంటే మనం ఆజ్ఞ మరియు ఉదాహరణల ద్వారా చేయమని బోధించబడ్డాము. మనము ఇంతకుముందు చూసాం హెబ్రీ 10:25 లో సమావేశాలను విడిచిపెట్టకూడదని హెచ్చరింపబడ్డాము. తరువాత  అపొ 2:42 లో ఆదిమ క్రైస్తవులు ఆరాధించుటకు ఎట్లు

కూడుకున్నారో చదివాము, మరియు అపో 20:7 పౌలు మరియు త్రోయలోని క్రైస్తవులు ఆరాధన కొరకు వారంలోని మొదటి దినమున కూడుకున్నట్లు మనము చూడగలము. మనము కూడా అలాగే చేయాలి.

2. మనము దేవుని ఆరాధించుటకు సమాజముగా కూడుకొనవలెను యోహాను 4:23,24 నందు దేవుడు నిజమైన ఆరాధికుల కొరకు వెదకుచున్నాడని మరియు దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెనని క్రీస్తు చెప్పెను.

3. ప్రభురాత్రి భోజనంలో పాలుపంచుకోవడం ద్వారా మనము ఆయనను జ్ఞాపకం చేసుకొనేలాగ సమావేశాలకు హాజరు కావాలని ప్రభువు మనలను కోరి ఉంటారు. పౌలు ప్రభురాత్రి భోజనం యొక్క స్థాపన ప్రస్తావిస్తూ (I కొరింథి 11:24,25) "దానినివిరిచి యిది మీ కొరకైన నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారమే భోజనమైన పిమ్మట ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తము వలనైన క్రొత్త నిబంధన, మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను". ఆయన ఆలోచన చేసిన విధముగా జ్ఞాపకము చేసికొనడానికి కూడుకొనకపోతే మనము ఆయనను ఎట్లు జ్ఞాపకము చేసికొనగలము.

4. మనము వర్ధిల్లిన కొలది కానుకలు ఇచ్చుటకు సమాజముగా కూడుకొనవలెను. మరల (I కొరింథి 16:2) ప్రతి ఆదివారమున

సంఘముగా కూడుకొనినప్పుడు వర్ధిల్లిన కొలది చందా ఇవ్వవలసినదిగా పౌలు చెబుతున్నాడు. మనము హాజరు కావడంలో విఫలమైనప్పుడు మన చందాకి ఏమి జరుగుతుంది? వాస్తవానికి మనము దానిని తదుపరి ప్రభువు దినమున తీసుకొనిరాగలము; మరియు అనారోగ్య కారణాల వల్ల రాలేకపోయినను తీసుకొని రాగలము. చాలామంది ఇతరత్రా కారణాలవల్ల హాజరు కానివారు ఇచ్చే అవాకాశాన్ని కోల్పోతారు. అలాగే మళ్లీ మళ్లీ కోల్పోతూ ఉంటారు. ఎటువంటి బాధ్యత ఈ కార్యక్రమము పట్ల లేకుండా ఉంటారు.

5. మనము కూడుకున్న సమావేశాలలో ప్రభువు మన మధ్యలో ఉంటారని వాగ్ధానము చేసారు (మత్తయి 18:20). "ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని చెప్పెను". ఇదొక్కటీ మనం సంఘంలో జరిగే ప్రతీ ఆరాధనకు హాజరవ్వాలని కోరుకొనేలా చేస్తుంది. ఎందుకంటే ప్రభువు అక్కడ ఉంటారని చెప్పబడినది.

ప్రధానమంత్రి లేదా ఎవరైనా ప్రముఖమైన వ్యక్తి హాజరవు తున్నట్లయితే మనము అక్కడకు వెళ్ళాలని అనుకోకుండా ఉంటామా! ఇక్కడ ప్రభువు స్వయంగా అక్కడ ఉంటారని చెప్పినప్పుడు ఖచ్చితంగా ముఖ్యమైన సమావేశాలకు హాజరుకావడంలో విఫలము కాకూడదు.

6. మనము ఇతరులకు మాదిరికరంగా ఉండుటకు ప్రతీ సమావేశానికి హాజరుకావాలి. మనకు కలిగిన కుటుంబాలు, ప్రియులు, స్నేహితులు మరియు ప్రపంచ ప్రజలు మనలను చూస్తున్నారు. వారు

అనుసరించుటకు మాదిరి కొరకు మన వైపు చూస్తున్నారు. ఈ విషయాన్ని గ్రహించి వారిని సరైన మార్గములో నడిపించేందుకు కృషి చేయాలి. మనము గ్రహించలేక పోయినను వారి యొక్క రక్షణ మన చర్యలపై ఆధారపడి ఉంటుంది. పౌలు థెస్సలోనికయులకు వ్రాస్తూ "పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందములో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి, మమ్మును ప్రభువును పోలి నడుచుకొనిన వారైతిరి. కాబట్టి మాసిదొనియలోను ఆకయలోను విశ్వాసులందరికి మాదిరియైతిరి" (I థెస్స 1:6,7). ప్రజలు మనలను అనుసరిస్తే వాస్తవానికి వారు క్రీస్తును అనుసరించేలాగున ఒక మంచి మాదిరిగా ఉండగలమా? మనం తప్పక ఉండాలి. ప్రతి సభకు సమయానికి హాజరయ్యేందుకు ఇప్పుడే సంకల్పించుకొని ప్రభువుని సత్యముతో ఆరాధించుడి.

7. వ్యక్తిగతంగా మరియు సమిష్టిగా ఆధ్యాత్మిక వృద్ధి చెందడానికి అలాగే సహవాసము కొరకు మనము సమావేశాలకు హాజరుకావాలి. సంఘంలోని సభ్యులు సమావేశాలకు హాజరుకాకపోతే వారియొక్క నగరములో లేదా సమాజములో వారియొక్క బలము ఎట్లు తెలుసుకొనగలరు. సమావేశాలు లేకపోవడం వలన సభ్యులు వారియొక్క బలాన్ని తెలుసుకొనలేరు. ఏపని సంకల్పించుకొనలేరు, ఒకరికొకరు సహాయం చేసుకొనలేరు, ఒకరికొకరు ప్రోత్సహించుకొనలేరు. మరో మాటలో చెప్పాలంటే సంఘం యొక్క పని, దాని బలం, దాని విజయాలు మొదలైనవి సమావేశాలపై ఆధారపడి ఉంటాయి. వాస్తవానికి అలాంటివి

లేకపోవుట చేత సంఘం అంతరించిపోతుంది. అందువలన మనము క్రొత్త నిబంధనలో చదువగలము పౌలు ఎక్కడికి వెళ్లినా స్థానిక సంఘాలకు వెళ్లి అక్కడ సహోదరులను కలుసుకున్నాడు. కష్టకాలములో కూడా కూడుకొనుటకు అవకాశములు కల్పించుకున్నారు. అప్పటిలాగే ఇప్పుడు కూడా నిత్యము ఆరాధనకు కూడుకొని ఆయన పని జరిగించాలి.

మనము సంఘ సమావేశాలకు హాజరు కావడానికి ఇవి కొన్ని కారణాలు మాత్రమే. మన హాజరు అనేది నెలకొకసారి లేదా అప్పుడప్పుడుగా ఉండకుండా ప్రతీ వారంలోని మొదటిరోజు లేదా సంఘం కూడుకొనుటకు నిర్ణయించినప్పుడు వెళ్ళాలి. లేఖనాలు చెప్పుచున్నాయి" సమాజముగా కూడుకొనుట విడిచిపెట్టకూడదు". ఇందులో మనం హాజరవ్వగలిగే అన్ని సమావేశాలు ఉంటాయి. మన స్వంత జీవితాల్లో ఆరాధనకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రభువు మనకు సహాయం చేయును గాక. అందువలన ఆయన యెడల విశ్వాసము కలిగినవారై అన్ని సమావేశాలకు హాజరవ్వగలము.

మనము ఈ విధముగా ఆయన యెడల విశ్వాసము కలిగి ఉంటే విశ్వాసము కలిగినవారముగా ఉంటాము.

---

This book Translated from English to
Telugu by Rachel Robin Gootam
December 2022

---